తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు | ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి | మహబూబాబాద్ | నిర్మల్ | మంచిర్యాల | కొమురం భీం అసిఫాబాద్
మంగళవారం
22 అక్టోబర్ 2024
పేజీలు : 08
Follow :



# పోలీసు వ్యవస్థ కీలకం

- కలెక్టర్ రాహుల్ శర్మ..
- పోలీసు అమరుల త్యాగం భావితరాలకు స్ఫూర్తి : ఎస్పీ కిరణ్ ఖరే



**భూపాలపల్లి, అక్టోబర్ 21, (జనం సాక్షి) :** సమాజంలో పోలీసు వ్యవస్థ కీలకమని కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. సోమవారం పోలీస్ ఫ్లాగ్ డేను పురస్కరించుకుని జిల్లాలోని అర్ముడ్ రిజర్వు ప్రధాన కార్యాలయంలోని అమరవీరుల స్థూపం వద్ద, స్మృతి పరేడ్‌లో భాగంగా కలెక్టర్, ఎస్పీ, ఓ ఎస్ డి బోనాల కిషన్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, పోలీసు అమరవీరులకు ఘన పోలీసు అమరవీరుల కుటుంబ సభ్యులకు జిల్లా అడ్మినిస్ట్రేషన్ తరపున ఎలాంటి సహాయ సహకారాలైన అందిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. విధి నిర్వహణలో పోలీసులు చేసిన త్యాగాలను నిరంతరం స్మరించుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ.. అక్టోబర్ 21,1959 సంవత్సరంలో లడక్ ప్రాంతంలో హాట్ స్ప్రింగ్ వద్ద మన పోలీసులు విధులు నిర్వహిస్తుండగా చైనా ఆర్మీ మన వారిపై అక్రమంగా దాడి చేసి 10 మంది పోలీసులను హతమార్చినదన్నారు. అప్పటి నుంచి వారి త్యాగాలను గుర్తు చేసుకుంటూ క్రమం తప్పకుండా ప్రతి ఏటా అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల సంస్మరణార్థం పోలీస్ ఫ్లాగ్ డేను ఘనంగా నిర్వహిస్తోందన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలర్పించి అమరవీరులైన పోలీసుల త్యాగాలు వెల కట్టలేనివని, ముఖ్యంగా జయశంకర్ భూపాలపల్లిలో దశాబ్దాల క్రితం మావోయిస్టుల ప్రాబల్యం ఎక్కువగా ఉండేదని,జిల్లా పరిధిలో మిగతా 2లో..

# పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివి

- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే
- పోలీస్ అమరవీరుల కుటుంబాలకు పోలీస్ శాఖ ఎల్లవేళలా తోడుగా నిలుస్తుంది
- జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు



**ఆసిఫాబాద్, అక్టోబర్, 21 (జనం సాక్షి) :** ఎండనక, వాననక ప్రతినిత్యం ప్రజల భద్రతా కోసం పోలీసులు పాటుపడడం వల్లనే ఈరోజు ప్రతి ఒక్కరూ ప్రశాంతమైన జీవితం గడపటం జరుగుతుందని, పోలీసుల యొక్క సేవలు మరువలేనివని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. సోమవారం జిల్లా ఏఆర్ హెడ్ కోటర్స్ లో పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు, జిల్లాలోని పోలీసు ఉన్నతాధికారుల తో కార్యక్రమానికి హాజరు అయ్యారు . ఇట్టి కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ పోలీసుల యొక్క గౌరవ వందనం స్వీకరించరు. అనంతరం కార్యక్రమానికి హాజరైన మిగతా 2లో..

# 21.56 కోట్లతో రోడ్డు నిర్మాణ పనులు

- డిసెంబర్ 9 లోగా రైతులందరికీ రుణమాఫీ
- పొలం బాట కార్యక్రమంలో పొలాలకు రోడ్లు ఏర్పాటు
- విద్యార్థులు నూతన పరిజ్ఞానాన్ని నేర్చుకోవాలి
- మంత్రి దనసరి అనసూయ సీతక్క



**ములుగు ప్రతినిధి, అక్టోబర్ 21(జనంసాక్షి) :** ములుగు నియోజకవర్గంలో రోడ్లు మరమ్మతులు చేయవలసిన రోడ్లకు 21 కోట్ల 56 లక్షల సి ఆర్ ఆర్, ఎం.ఆర్ ఆర్ రూపాయలతో మంజూరు చేసి పనులను ప్రారంభించడం జరిగిందని, ఈ సంవత్సరం డిసెంబర్ 9 లోగా రెండు లక్షల లోపు ఉన్న రైతుల రుణాలన్నీ మాఫీ చేయడం జరుగుతుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్ కలసి వెంకటాపూర్ జెడ్పి హెచ్ఎస్ లో కంప్యూటర్ ల్యాబ్, (సిఎస్ఆర్ నిధులు మౌరిటెక్ ఐటి సంస్థ సౌజన్యం) 10 కంప్యూటర్ల తో ప్రారంభించారు. అనంతరం గోవిందరావుపేట, ఎస్ ఎస్ తాడ్వాయి మండలాల్లో 21 కోట్ల 56 లక్షల సి ఆర్ ఆర్, ఎం ఆర్ ఆర్ రూపాయలతో 15 రహదారుల ప్రత్యేక మరమత్తు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ విద్యార్థులు నూతన పరిజ్ఞాన విద్యను నేర్చుకోవడానికి ప్రయత్నించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలను నెరవేర్చుతూ వేలాది మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతున్నదని, ములుగు జిల్లాలో 176 మందికి ఉపాధ్యాయ పోస్టులు ఇవ్వడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యను అందించడానికి అన్ని చర్యలు తీసుకోవడంతో పాటు అన్ని కులాల విద్యార్థినీ విద్యార్థులు ఒకే చోట విద్యను అభ్యసించడానికి ఇటీవల ఇంచర్ల గ్రామ సమీపంలో 125 కోట్ల రూపాయలతో నిర్మించే ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు.

రైతులు ఇబ్బందులు గురికాకుండా పంట పొలాలకు వెళ్లడానికి రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేయడంతో పాటు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అటవీ ప్రాంతాలలో పాఠశాలల, ఆస్పత్రుల భవనాల నిర్మాణం కోసం అనుమతి ఇవ్వకపోవడంతో మిగతా 2లో..

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం చేయొద్దు

- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధి, అక్టోబర్ 21 (జనంసాక్షి) :** ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి అధికారులు సమన్వయంతో ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ పేర్కొన్నారు. మంచిర్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించారు. జిల్లాలోని లక్షెట్టిపేట ఇటిక్యాల గ్రామానికి చెందిన బుద్దే పోచయ్య తాను ఉంటున్న ఇల్లు తన పూర్వీకుల నుండి సంక్రమించిందని, ఇట్టి ఇల్లు గల భూమి ఆబాది (గ్రామకంఠం)లో ఉన్నట్లుగా ధ్రువీకరణ పత్రం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. దండేపల్లి మండలం నాగసముద్రం గ్రామస్తులు తమ గ్రామ పరిధిలోని చెరువుకు సంబంధించిన భూమిని కొందరు అక్రమంగా ఆక్రమించుకొని సొమ్ము చేసుకుంటున్నారని, ఈ విషయమై సమగ్ర విచారణ మిగతా 2లో..

# కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్ధ పాలనే శ్రీను మృతికి కారణం

- శ్రీను మృతిపై రాష్ట్ర డిజిపి చేత విచారణ చేపట్టాలి
- దయాకర్ రావు ను విమర్శిస్తే సహించేది లేదు
- జిసిసి రాష్ట్ర మాజీ చైర్మన్ గాంధీ నాయక్



**పాలకుర్తి, అక్టోబర్ 21 (జనంసాక్షి) :** కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్ధ పాలన వల్లనే లకావత్ శ్రీను నాయక్ పోలీస్ స్టేషన్లో ఒంటిపై పెట్రోల్ పోసుకుని చనిపోయాడని, తక్షణమే శ్రీను మృతికి కారణమైన వారిపై రాష్ట్ర డిజిపి విచారణ చేపట్టి, వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని, జిసిసి మాజీ చైర్మన్ ధారావత్ మోహన్ గాంధీ నాయక్ స్పష్టం చేశారు. సోమవారం మండల కేంద్రంలో గల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, మాజీ ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, రైతు బంధు సమితి జిల్లా మాజీ డైరెక్టర్ జరుపుల బాలు నాయక్, ఓయూ జేఏసీ నాయకులు గుగులోతు రాజేష్ నాయక్ లతో కలిసి గాంధీ నాయక్ మాట్లాడుతూ, ఇటీవలే కాలంలో పోలీస్ స్టేషన్ లో గిరిజన యువకుడు లాకావత్ శ్రీను ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకోవడంతో శ్రీను కుటుంబానికి న్యాయం జరిపి, ఎస్సై, సీఐ లపై చర్యలు తీసుకుని బాధ్యులను శిక్షించాలని గిరిజన సంఘాలు ఆందోళనలు చేసి డిమాండ్ చేస్తే జీర్ణించుకోలేని కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజా నాయకులు మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును విమర్శిస్తున్నారని అన్నారు. లబ్ధి పొందిన వారే దయాకర్ రావును విమర్శించడం హాస్యాస్పద మన్నారు. ఎర్రబెల్లి దయాకర్ రావు ను విమర్శిస్తే సహించేది లేదని హెచ్చరించారు, ఎంబిబిఎస్ విద్యార్థిని ప్రీతి బాయి కుటుంబానికి దయాకర్ రావు రూ , 20 లక్షలు ఎక్స్గ్రేషియా ఇప్పించి, అండగా నిలిచారని, శ్రీను కుటుంబానికి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ తరపున అండగా నిలిచి రూ, 20 లక్షలు ఎక్స్గ్రేషియా మిగతా 2లో..

# ప్రజావాణి ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించండి

**జిడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే**



**వరంగల్ ఎంజీఎం, అక్టోబర్ 21 (జనంసాక్షి):** ప్రజావాణి ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించాలని బల్దియా కమీషనర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రదాన కార్యాలయం కౌన్సిల్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో కమీషనర్ పాల్గొని ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. మొత్తంగా 78 వినతులు స్వీకరించారు. సందర్భంగా కమిషనర్ ఇప్పటివరకు నిర్వహించిన అన్ని విభాగాల ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం, పెండింగ్, లపై సమీక్షించి ఆయా శాఖలు పెండింగ్ ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో అదనపు కమిషనర్ రాజేందర్ రెడ్డి, ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర సి ఎం హెచ్ ఓ డా. రాజిరెడ్డి, హెచ్ ఓ రమేష్ డి ఎఫ్ ఓ శంకర్ లింగం ఇన్చార్జి సి పి రవీంద్ర డిప్యూటీ కమిషనర్ లు కృష్ణా రెడ్డి ప్రసన్న రాణి ఎం హెచ్ ఓ డా.రాజేష్ టి ఓ బిర్రు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరుల సేవలు చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచి పోతాయి

● **నిర్మల్ జిల్లా డిఎస్‌పి గంగా రెడ్డి**



**ఖానాపూర్ రూరల్ 21 అక్టోబర్ (జనం సాక్షి):** విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసు అమరవీరుల సేవలు చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచి పోతాయని నిర్మల్ డి ఎస్ పి గంగా రెడ్డి అన్నారు సోమవారం పోలీసు అమర వీరుల దినోస్సవం సందర్భంగా ఖానాపూర్ పోలీస్ సర్కిల్ కార్యాలయంలో పోలీస్ సిబ్బంది తో కలిసి అమర విరువుల స్థూపం వద్ద నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో ఎందరో పోలీసులు ప్రజల రక్షణ కోసం తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టారు అని అన్నారు.అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా వారం రోజుల పాటు వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సైదా రావు, ఖానాపూర్, పెంబి,కడం, దస్తురాబాద్ ఎసై లు రాహులు, శంకర్,విష్ణు సాగర్,జుబేర్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జోనగొని రవికి పరామర్శ



**రాయపర్తి, అక్టోబర్ 21 (జనంసాక్షి):** రాయపర్తి మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు జోనుగొని రవి కాలుకి సర్జరీ కాగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఆయనను పరామర్శించిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి,మాజీ రైతు బంధు సమితి అధ్యక్షులు ఆకుల సురేందర్ రావు,రాయపర్తి గ్రామ మాజీ సర్పంచ్ గారే నర్సయ్య పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివి

జిల్లా లోని అమరులైనటువంటి పోలీస్ కుటుంబ సభ్యులను పలకరించి వారితో మాట్లాడారు. అనంతరం పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులతో జిల్లా కలెక్టర్, ఎస్పీతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పోలీసులు ఎలాంటి కఠిన పరిస్థితుల్లోనైనా విధులు నిర్వహించడం ద్వారానే ప్రజల భద్రతకు తోడ్పాటు పడటం జరుగుతుందని అన్నారు, పోలీసుల సేవలు ఎప్పటికీ మరువలేనివి అని, విధి నిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలను గుర్తుకు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నరు. వారిని స్మరించుకోవడం మన అందరి బాధ్యత అని అన్నారు. నేర పరిశోధన, ప్రజల సంరక్షణలో పోలీసుల సేవలు ఎంతో గొప్పవి. మన కళ్ల ముందు నిత్యం ఏ కష్టం కలిగినా ముందుగా గుర్తొచ్చేది పోలీసు, కాబట్టి వారందరికీ మర్యాద, గౌరవం, విలువ ఇవ్వాల్సిన అవసరం ప్రతి ఒక్కరి పై ఉంది అని తెలిపారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ విధి నిర్వహణలో భాగంగా అమరులైన ఎందరో పోలీస్ కుటుంబాల త్యాగాల ఫలితమే ఈరోజు మనం అనుభవిస్తున్న ఈ శాంతియుత సమాజమని, అమరులైన పోలీస్ కుటుంబాలకు ఎల్లవేళలా పోలీస్ శాఖ సహాయ సహకారాలు ఉంటాయని వారు ఎప్పటికీ కూడా పోలీస్ కుటుంబంలో సభ్యులే అని తెలియజేశారు. అనంతరం ఆసిఫాబాద్ డిఎస్పి కరుణాకర్ మాట్లాడుతూ దేశంలో అమరులైనటువంటి పోలీసుల పేర్లను చదివి వినిపించారు. అనంతరం అమరవీరుల స్తూపం వద్ద జిల్లా కలెక్టర్, ఎస్పీ, పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులు నివాళులు అర్పించారు.అనంతరం శోక్ శ్రస్త్ర పరేడ్ నిర్వహించి, చనిపోయిన పోలీసు అధికారులకు రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం అమరులైన పోలీస్ కుటుంబ సభ్యులను శాలువాతో సత్కరించి, జ్ఞాపికలు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా లోని పోలీసు అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు వ్యవస్థ కీలకం

18 మంది పోలీసులు సంఘవిద్రోహశక్తులతో పోరాడి చిరస్మరణీయులైన విషయం గుర్తు చేశారు. అలాగే పోలీసు అమరవీరుల కుటుంబ సభ్యులతో ఎస్పీ సమావేశం అయి, వారి సమస్యలు తెలుసుకున్నారు. ఎలాంటి అవసరాలైన జిల్లా పోలీసు యంత్రాంగాన్ని సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓ ఎస్ డి బోనాల కిషన్, కాటారం సబ్ కలెక్టర్ మాయాంక్ సింగ్, డిఎస్పీలు సంపత్ రావు, రామ్మోహన్ రెడ్డి, నారాయణ నాయక్, జిల్లా పరిధిలోని సిఐలు, రిజర్వు ఇన్స్పెక్టర్ లు ఎస్సైలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య



**నల్లబెల్లి అక్టోబర్ 21 (జనంసాక్షి):** ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య అందుతుందని జెడి ఫౌండేషన్ కన్వీనర్ కవితా రెడ్డి అన్నారు. జెడి ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని నారక్కపేట ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సోమవారం టీ షర్ట్ లను అందజేశారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సదానందం గౌడ్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోకే విద్యార్థులను పంపి వారి బంగారు భవిష్యత్తుకు పునాదులు వేయాలని తెలిపారు. అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యతోపాటు నాణ్యమైన మధ్యాహ్న భోజనం లభిస్తుందన్నారు. విద్యార్థులకు ఉదయం రాగి జావా, బట్టలు, పుస్తకాలు ఉచితంగా ఇస్తున్నామని తెలిపారు. ఆటపాటలతోపాటు అన్ని వసతులు ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు సౌందర్య, వేణుగోపాల చారి, యుగేందర్, కుమారస్వామి పాల్గొన్నారు.

## 21.56 కోట్లతో రోడ్డు నిర్మాణ పనులు

నూతనంగా అటవీ ప్రాంతంలో కంటైనర్ పాఠశాలను, ఆసుపత్రిని ఏర్పాటు చేశామని తెలిపారు. ములుగు నియోజకవర్గం 75 శాతం అటవీ ప్రాంతంతో కూడి ఉండడంతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆటంకం కలుగుతున్నదని, దీనిపై తాను స్వయంగా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి పరిష్కరించడానికి కృషి చేశానని తెలిపారు. జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి కృషి చేయడం జరుగుతుందని దీనిలో భాగంగా విద్య వైద్యం మెరుగుపరచడంతో పాటు రోడ్డు సౌకర్యాలకు ప్రత్యేక కార్యచరణ రూపొందించడం జరిగిందని అన్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ప్రవర్తనను ఆధారంగా చేసుకుని విద్యార్థులు ముందుకు పోతారని ఉపాధ్యాయులు మంచి పరివర్తన కలిగి విద్యార్థులను ఉన్నత శిఖరాలకు ఎదిగే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు.

గోవిందరావు పేట లో కల్యాణ లక్ష్మి చెక్కులను 13 మంది లబ్దిదారులకు, తాడ్వాయి రైతు వేదికలో కల్యాణలక్ష్మి, షాదిముభారక్ చెక్కులను 35 మంది లబ్దిదారులకు మంత్రి సీతక్క చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలలో పంచాయితీ రాజ్ ఈఈ అజయ్ కుమార్, డిఈఓ పాణిని, మౌరిటెక్ ఐటి కంపనీ ప్రతినిధులు నందమోహన్, మనోజ్ కుమార్, హెడ్మాస్టర్ రాధిక, అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షురాలు ఫరీద బేగం, తహసీల్దార్లు, ఎంపిడిఓ లు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థినీ, విద్యార్థులు, కల్యాణ లక్ష్మి, షాదిముబారక్ పొందిన లబ్ధిదారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం చేయొద్దు

జరిపి నక్షా ప్రకారం చెరువు భూమిని స్వాధీన పరుచుకుని కాపాడాలని దరఖాస్తు అందజేశారు. చెన్నూర్ మండల కేంద్రానికి చెందిన కోరల్ల శ్వేత తాను ఎల్లక్కపేట శివారులో పట్టా భూమి కలిగి ఉన్నానని, ధరణి రికార్డులలో ఇట్టి భూమి అసైన్డ్ భూమిగా చూపుతోందని, ఈ విషయమై న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. పట్టణంలోని గర్మిళ్ల శివారుకు చెందిన రంగు ఈశ్వర్, రంగు శంకర్, రంగు మల్లేష్, రంగు రాజయ్యలు తమకు గ్రామ శివారులో వ్యవసాయ భూమి ఉందని, ఇట్టి భూమికి వేరువేరుగా పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో 21 దరఖాస్తులు వచ్చాయని, వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి క్షేత్రస్థాయిలో విచారించి అధికారుల సమన్వయంతో పరిష్కరించే దిశగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఆర్డీవో హరికృష్ణ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి ఖో ఖో పోటీలకు పాత ఎల్లాపూర్ విద్యార్థి ఎంపిక

**ఖానాపూర్ రూరల్ 21 అక్టోబర్ (జనం సాక్షి):** జిల్లా స్థాయి ఖో ఖో పోటీలకు జెడ్ పి ఎస్ ఎస్ పాత ఎల్లాపూర్ విద్యార్థి ఏ అన్వేష్ ఎంపిక ఐనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఏ.రమాదేవి,వ్యాయామ ఉపాధ్యాయుడు నచెందర్ తెలిపారు.ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థి అన్వేష్ ను పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది,పాఠశాల చైర్మన్ అభినందించారు.



## ఘనపూర్ ఏడిఈగా బాధ్యతలు చేపట్టిన పి.రణధీర్ రెడ్డి



**స్టేషన్ ఘన్పూర్, అక్టోబర్ 21 (జనం సాక్షి) :** స్టేషన్ ఘనపూర్ సబ్ డివిజన్ కార్యాలయంలో సోమ వారం నూతన ఏడిఈ ఆపరేషన్ టిజిఎన్పిడిసిఎల్ గా పి రణధీర్ రెడ్డి భాధ్యతలు స్వీకరించారు. డిఈ ఆపరే షన్ ఘనపూర్ వై రాంబాబు ఆధ్వర్యంలో వారికి ఇన్చార్జ్ ఏడిఈ జి.లక్ష్మీనారాయణ స్వాగతించి బాధ్య తలు అప్పగించారు. ఈ సందర్భంగా నూతన ఏడిఈ రణధీర్రెడ్డి మాట్లాడుతూ వినియోగదారులకు నిరంత రాయ విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యంగా పనిచేస్తానని ఘనపూర్ సబ్ డివిజన్ ను అర్బన్ ఏరి యా మాదిరిగా అభివృద్ధి చేయడానికి విద్యుత్ సిబ్బం ది ఎల్లప్పుడు విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉంటూ అభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలన్నారు.అందుకు తమనుండి పూర్తిసహకారం ఉంటుందన్నారు. ఈకార్య క్రమంలో ఏఈలు శంకర్, శివ కుమార్, విశ్వ సాహితీ, మహేందర్ రెడ్డి,సబ్ ఇంజనీర్ హరిత, లైన్మెన్ అన్వర్ పాషా విద్యుత్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్ధ పాలనే శ్రీను మృతికి కారణం

చెల్లించాలని, వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇప్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రజా పాలనలో న్యాయం పడకేసి అన్యాయం రాజ్యమేలుతుందని విమర్శించారు, తెలంగాణ రాష్ట్రాన్ని మరో రాయలసీమగా చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఆరోపించారు. రాష్ట్రంలో అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఒక తీరుగా నడుస్తుంటే. పాలకుర్తి నియోజకవర్గం లో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి ల రాజ్యాంగం నడుస్తుందని విమర్శించారు, రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు వైఫల్యాల వల్లే శ్రీను పెట్రోలు పోసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు దయాకర్ రావును విమర్శించేటప్పుడు స్థాయిని గుర్తుపెట్టుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి సొసైటీ చైర్మన్ బొబ్బల అశోక్ రెడ్డి, మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ పుస్కూరి శ్రీనివాసరావు, నాయకులు యాకూబ్ నాయక్, మహేందర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# కెపాసిటర్లతోనే విద్యుత్ ఆదా

- విద్యుత్ అధికారుల సేవలను సద్వినియోగం చేసుకోవాలి
- పొలం బాట కార్యక్రమం తోనే విద్యుత్ సమస్యల పరిష్కారం
- విద్యుత్ శాఖ స్టేషన్ ఘన్ పూర్ డిఈ రాంబాబు



**పాలకుర్తి, అక్టోబర్ 21 (జనంసాక్షి)** విద్యుత్ వాడకాన్ని వృధా చేయకుండా ఆదా చేయడం కోసం రైతులందరూ విద్యుత్ పంపు సెట్లకు కెపాసిటర్లను అమర్చుకోవాలని విద్యుత్ శాఖ స్టేషన్ ఘన్పూర్ డివిజన్ డిఈ రాంబాబు రైతులకు సూచించారు. తెలంగాణ ఉత్తర విద్యుత్ సంస్థ ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని శాతాపురంలో పొలంబాట కార్యక్రమాన్ని నిర్వహించి రైతు లోనే శ్రీనివాస్ విద్యుత్ పంపు సెట్ కు కెపాసిటర్ ను అమర్చారు. ఈ సందర్భంగా పాలకుర్తి సెక్షన్ ఏ డి ఏ ఆవిరినేని రణధీర్ రావు తో కలిసి డి ఈ రాంబాబు మాట్లాడుతూ విద్యుత్ పంపు సెట్ కు కెపాసిటర్ అమర్చకముందు 10 అమ్స్ ఉన్న విద్యుత్, కెపాసిటర్ అమర్చిన తరువాత 7 ఆమ్స్ కు తగ్గిందని తెలిపారు. కెపాసిటర్ అమర్చడంతో 3 ఆమ్స్ విద్యుత్తు ఆదా అయిందని వివరించారు. ప్రతి ఒక్క రైతు కెపాసిటర్లను అమర్చుకొని విద్యుత్ ఆదాకు సహకరించాలని సూచించారు. రైతులకు మెరుగైన సేవలు అందించడంతో పాటు విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకే పొలంబాట కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. పొలం బాట లూజు లైన్ల సమస్య పరిష్కారం, మిడిల్ పోల్స్ వేయడం, ట్రాన్స్ఫార్మర్ల వద్ద మసలను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. భద్రత విషయాలపై రాజీ పడొద్దని, సమస్యలను పరిష్కరించేటప్పుడు విద్యుత్ సరఫరా పై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎలాంటి విద్యుత్ సమస్య ఉన్న విద్యుత్ అధికారులకు సమాచారం అందించాలని, సొంత నిర్ణయాలతో ఇబ్బందులు పడకూడదని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ రూరల్ ఏఈ బోయిని సత్తయ్య, చెన్నూరు, గూడూరు లైన్ ఇన్స్పెక్టర్ లు కాంతయ్య, రమేష్, లైన్మెన్లు వెంకన్న, సోమనాదం, బాలాజీ, ఏఎల్ఎంలు యాకూబ్, బిక్షపతి తో పాటు రైతులు కసిరబోయిన కృష్ణమూర్తి, మారుజోడు సంతోష్, ఏలూరి యాకన్న, గన్న యాకన్న, గన్న నరసింహ, పశులాది రాజు తదితరులు పాల్గొన్నారు.

## పట్టుదల, స్వయం కృషియే విద్యార్థి బంగారు భవిష్యత్తుకు సోపానాలు

- డిసి ఈబి సెక్రటరీ ఒంటెరు చంద్రశేఖర్



**రేగొండ,(గణపురం) అక్టోబర్21 జనం సాక్షి:** విద్యార్థులు ఏకాగ్రతతో చదివి భయం లేకుండా పరీక్షలు రాయాలని డిసి ఈబి సెక్రటరీ ఒంటెరు చంద్రశేఖర్ అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని ఎస్ఏ 1 పరీక్షల సందర్భంగా జిల్లా పరిషత్ హై స్కూల్, కస్తూర్బా గాంధీ విద్యాలయం, మోడల్ స్కూల్ ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు పట్టదలతో స్వయంకృషితో ఎదగాలని పరీక్షలంటే భయం విడనాడి విజ్ఞానాన్ని పెంచుకొని ఉత్తీర్ణత శాతం పెంచుకునే విధంగా విద్యార్థులు ప్రణాళిక ను ఏర్పాటు చేసుకొని భవిష్యత్తులో ఉత్తమ పౌరులుగా ఎదగాలని ఆయన అన్నారు. ఎస్ ఏ-1 పరీక్షలను జిల్లాలో ప్రధానోపాధ్యాయులు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని ఎలాంటి ఆటంకాలు అవకతవకలు జరగకుండా చూసుకోవాలన్నారు. నవంబర్02 ప్రశ్న పత్రాలను మూల్యాంకనం చేయాలని నవంబర్న05న విద్యార్థుల మార్కులను ఆన్ లైన్ ద్వారా అప్ లోడ్ చేయాలని నవంబర్ 16న తల్లిదండ్రుల టీచర్ల సమావేశాన్ని ఏర్పాటు చేసి విద్యార్థులకు వచ్చిన మార్కుల ఆధారంగా వారి ప్రతిభను గుర్తించి ప్రోగ్రెస్ కార్డ్స్ అందజేయాలని వారు ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ఆయన వెంట మండల విద్యాశాఖ అధికారి ఊరుగొండ ఉప్పలయ్య, డిసిఇబి అసిస్టెంట్ కార్యదర్శి శనిగరపు భద్రయ్యలు ఉన్నారు.

## విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలి

- జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి



ఖానాపూర్ రూరల్ 21అక్టోబర్ (జనం సాక్షి): విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలి అని నిర్మల్ జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి అన్నారు. సోమవారం మస్కాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాల లో జరుగుతున్న పరీక్షల షెడ్యూల్ ప్రకారం విద్యార్థుల ను సంసిద్ధం చేయాలని ఆయన అన్నారు. ప్రతి తరగతి గదిలో ని పరీక్షలు రాస్తున్న విద్యార్థులను ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొనగిరి నరేందర్,తొంటి శంకర్, కుర్ర శేఖర్,జాడి శ్రీనివాస్,వెన్నం అంజయ్య,షేక్ ఇమ్రాన్ ఉన్నారు.

## క్యాన్సర్ పై అవగాహన కలిగి ఉండాలి

- మెడికలాఫీసర్ డాక్టర్ రెహమాన్, రూబీన




**భీమదేవరపల్లి, అక్టోబర్ 21(జనం సాక్షి) :** క్యాన్సర్ పై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని వంగర మెడికలాఫీసర్ డాక్టర్ రుబీనా అన్నారు. సోమవారం భీమదేవరపల్లి మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్లో విద్యార్థులకు పొగాకు ఉత్పత్తులను నిషేధించాలన్నారు.క్యాన్సర్ ఎంతో మంది ప్రజలు చనిపోతున్నారన్నారు.ఈ విషయం పై ప్రజలు విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మెడికలాఫీసర్ డాక్టర్ రహ్మాన్, డాక్టర్ రూబీన, ఏఎన్ఎం ఏం స్వరూప, జి స్వరూప,కే రాణి,కే స్వరూప, స్కూల్ టీచర్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 284వ జయంతి వేడుకల నిధులు విడుదల

- మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్



**ఏటూరునాగారం, అక్టోబర్ 21(జనంసాక్షి) :** ఐటిడిఏ కార్యాలయం ప్రాంగణం యందు గోవింద్ నాయక్ మాట్లాడుతూ.. గత సంవత్సరం ఫిబ్రవరి- 2023 లో జరిగిన సేవాలాల్ మహారాజ్ 284వ జయంతి ఉత్సవ వేడుకలకు సంబంధించిన నిధులు ఉమ్మడి వరంగల్ జిల్లాలో మొత్తం 18,04000 రూ. ఇటీవల విడుదల కాబడినాయి. కనుక ఈ నిధులు ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఉన్న ప్రస్తుత 6 గురు కలెక్టర్ లకు (ములుగు, భూపాలపల్లి, మహబూబాబాద్, జనగాం, వరంగల్ మరియు హన్మకొండ) వారి ఖాతాలలో జమ కావడం జరిగింది. కనుక లంబాడా సహోదరులు జయంతి ఉత్సవాల కొరకు నిధులు ఖర్చుపెట్టిన వారు ఇట్టి డబ్బులను రేపు తమ తమ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్లను కలిసి ఈ నిధుల యొక్క ఉపస్థితిని తీసుకోగలరని ములుగు జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ మరియు లంబాడ ఐక్యవేదిక అధ్యక్షులు ములుగు జిల్లా అధ్యక్షులు భూక్య సోమ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో లంబాడ సోదరులు పోరిక సునీల్ కుమార్, అజ్మీర దేవ్ సింగ్, కుమార్ పాడ్య, రతన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ జిల్లా డిఏంహెచ్ఓను వెంటనే సస్పెండ్ చేయాలి

- ప్రజాసంఘాలు, విద్యార్థి సంఘాలు



**వరంగల్ ఎంజీఎం అక్టోబర్ 21 (జనంసాక్షి):** స్థానిక వరంగల్ జిల్లా ప్రజావాణి లో జిల్లా కలెక్టర్ ని ప్రజాసంఘాల,విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా కలెక్టర్ కలిసి జిల్లాలో డి ఏం హెచ్ ఓ గా విధులు నిర్వహిస్తున్న వెంకట రమణ స్టాఫ్ నర్స్ రిక్రూట్మెంట్ లో మెరిట్ ఉన్న వ్యక్తుల వద్ద లంచాలు తీసుకోవడం,అంతేగాక పల్లె వెలుగు పోస్టింగ్ కోసం డాక్టర్ల నుండి డబ్బులు తీసుకోవడం, కంటి వెలుగు ప్రోగ్రాంలో ప్రతి యూనిట్కు ఒక వాహనాన్ని ఏర్పాటు చేసే దానిలో పూర్తిస్థాయిలో వాహనాలు కేటాయించకుండా అవినీతికి పాల్పడ్డారు. ప్రైవేటు ఆసుపత్రి రెన్యువల్ కోసమని డాక్టర్ల నుండి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేయడం జరిగింది, గ్రామాలలోని ఆర్ఎంపిల వద్ద డబ్బులు వసూలు చేయడం, వీటన్నింటిలో బాధ్యులైన సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్, మరియు సూపరింటెండెంట్ లను వెంటనే సస్పెండ్ చేయాలని రెగ్యులర్ డిఎంహెచ్ఓను నియమించాలని కోరగా బదులుగా కలెక్టర్ గారు 24 గంటల్లో విచారణ పూర్తి చేసి చర్యలు తీసుకుంటామని వివరించారు అనంతరం ప్రజా సంఘాలు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో తడుగుల విజయ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ,కట్ల రాజశేఖర్ మాదిగ వరంగల్ జిల్లా అధ్యక్షులు, బొట్ల నరేష్, ఏబీవీపీ జిల్లా కార్యదర్శి కల్లెపెల్లి సురేష్, టీఆర్ఎస్ ఎస్సీ సెల్ నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జి మాడ రంజిత్, టీజీవీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొడపాక రాజేందర్, బీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎండీ రఫీ, మైనారిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జనగామ మార్కెట్ డైరెక్టర్లను సన్మానించిన మారుజోడు రాంబాబు



**రఘునాథపల్లి, అక్టోబర్ 21 (జనం సాక్షి) :** జనగామ వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీ ప్రమాణస్వీకారానికి విచ్చేసి రఘునాథపల్లి మండలం డైరెక్టర్లుగా ప్రమాణస్వీకారం చేసిన గాద రమేష్ గారిని, ఎండి భాష్మియా, బంధ, కుమారస్వామి తోటకూర రమేష్ గార్లను ఈరోజు శాలువాతో సత్కరించిన జిల్లా కాంగ్రెస్ నాయకులుమారు జోడు రాంబాబు ఈ కార్యక్రమంలో నామల బుచ్చయ్య , గొరిగే, రవి లోనే శ్రావణ్ కుమార్, రాజిరెడ్డి, కుమార్,గడ్డమీద కిరణ్ గౌడ్ వడ్లకొండ శివప్రసాద్, రొయ్యల భాస్కర్, రొయ్యల కమలాకర్, ఎండి అబ్బు, బొమ్మన భరత్, నరసింహ నాయక్ కాంగ్రెస్ నాయకులు పాల్గొనడం జరిగింది.

## కుమ్రం భీమ్ విగ్రహ ఆవిష్కరణ సభను విజయవంతం చేద్దాం..

- తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్



**ఏటూరునాగారం, అక్టోబర్ 21(జనంసాక్షి) :** ఐటిడిఏ కేంద్రంలోని విలేకరుల సమావేశంలో వట్టం ఉపేందర్ తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ... ఏటూరునాగారం మండల కేంద్రం ఆకులవారి గణపురం వై జంక్షన్ లో కుమ్రం భీమ్ 24 అక్టోబర్ 2024 రోజున ఆవిష్కరణ చేయడం జరుగుతుంది. ఈ యొక్క ఆవిష్కరణ సభకు డాక్టర్ ధనసరి సీతక్క, తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు, విక్రమ్ మాండవి బీజాపూర్ ఎమ్మెల్యే, చత్తీస్ ఘడ్, రేగం మత్స్యలింగం అరకు ఎమ్మెల్యే ఆంధ్రప్రదేశ్ ముఖ్య అతిథులుగా పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఆదివాసీ ప్రజానికం, ఉద్యోగ, విద్యార్థి, మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో పొదెం కృష్ణ ప్రసాద్ టి డబ్ల్యూ టి యూ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు, కోటె రవి ఆల్ ఇండియా ఆదివాసీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు, పొడెం రత్నం తుడుందెబ్బ జాతీయ కో- కన్వీనర్, పొడెం బాబు తుడుందెబ్బ కో- కన్వీనర్, చింత కృష్ణ రాష్ట్ర ప్రచార కార్యదర్శి, వట్టం జనార్ధన్ తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు, చందా మహేష్ తుడుందెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి, ఆలం రాంబాబు తుడుందెబ్బ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం



**పరకాల అక్టోబర్ 21 (జనం సాక్షి):**-తెలంగాణ, ఉస్మానియా యూనివర్సిటీకి వైస్ ఛాన్సలర్ లుగా దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా దళిత ప్రొఫెసర్ లను నియమించినందుకు గాను, దళిత జాతి కోసం ఎక్కువ ప్రాధాన్యత నిచ్చిన సందర్భంగా పరకాల బస్టాండ్ కూడలి వద్ద ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి , మరియు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చిత్రపటాలకు ఘనంగా పాలాభిషేకం చేసి హర్షం వ్యక్తం చేయడం జరిగింది. ఉమ్మడి పరకాల ఎస్సీ విభాగం అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం లో వారు మాట్లాడుతూ దళితుల అభ్యున్నతి కోసం పాటుపడుతున్న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి బడుగు బలహీన వర్గాల కోసం ప్రజాసంక్షేమ పథకాలతో,ఎస్సీ సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే దళితులకు ప్రాధాన్యతనిస్తూ, ఇకముందు కూడా ప్రజా పాలనతో ప్రజా సంక్షేమం కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమవుతుందని, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ద్వారానే త్వరలో రాబోయే రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు మరియు ఇతర సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల నియోజకవర్గం ఎస్టీ సెల్ కన్వీనర్ పాలకుర్తి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు పూరెల్ల సూర్యం, గోవింద సురేష్, ఒంటీరు వరుణ్, మడికొండ సంపత్, ఒంటేరు సుధాకర్, మడికొండ చంగల్, మేకల దేవరాజ్, తిక్క రామకృష్ణ, బొచ్చు రవికుమార్, ఎం.డి యాకూబ్ పాషా, రబ్బాని తదితరులు పాల్గొన్నారు.

## బొడ్రాయి ప్రతిష్టాపన ఉత్సవంలో పాల్గొన్న మంత్రి సురేఖ



**వరంగల్ ఈస్ట్, అక్టోబర్ 21 (జనం సాక్షి)** అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ వరంగల్ జిల్లా శాకరాసికుంటలో నూతన బొడ్రాయి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి వచ్చిన మంత్రి సురేఖ కి బొడ్రాయి ప్రతిష్టాపన కమిటి సాదర స్వాగతం పలికింది. వేదపండితుల సమక్షంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో మంత్రి సురేఖ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన మంత్రి సురేఖ ని కమిటి సభ్యులు శాలువాతో సత్కరించారు. పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో మంత్రి సురేఖ ప్రజలను పలకరించి, వారి యోగక్షేమాలను తెలుసుకున్నారు. పలువురు మంత్రితో సెల్ఫీలు తీసుకుని తమ అభిమానాన్ని చాటారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవం సందర్భంగా గ్రామప్రజల ందరికీ శుభాకాంక్షలు తెలిపారు. బొడ్రాయి విగ్రహ ప్రతిష్టాపన కమిటి ఏర్పాట్లను చక్కగా చేసిందని మంత్రి అభినందించారు. అమ్మవారి దయ ప్రజలందరి పై వుండాలనీ, అందరి జీవితాలు సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో వెలుగొందాలని మంత్రి ఆకాంక్షించారు. రైతులు బాగుంటేనే దేశం బాగుంటుందనీ, రైతులు ప్రకృతి విపత్తుల బారిన పడకుండా, పర్యావరణం వారికి అనుకూలించాలని మంత్రి సురేఖ భగవంతున్ని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ముష్కమల్ల అరుణ సుధాకర్, కత్తెరసాల వేణు, శ్రీధర్, మధుసూదన్, మంద శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఓటు నమోదు చేయించుకున్న ఎంపీఓ



**ఖానాపూర్అక్టోబర్21(జనంసాక్షి)** పట్టబ్రద్రుల ఎమ్మెల్సీ ఓటు హక్కు వినియోగం కోసం ఓటర్ లిస్టులో పేరు నమోదు చేయించుకున్నట్లు ఎంపీవోల సంఘం జిల్లా అధ్యక్షుడు రత్నాకర్ రావు తెలిపారు. సోమవారం తాహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ మంజు లకు ఓటరు నమోదు దరఖాస్తును అందజేసినట్లు తెలిపారు. పట్ట బద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో తమ ఓటును సద్వినియోగం చేసుకునే విధంగా పట్టభద్రులు అందరూఓటరులిస్టులోపేర్లునమోదుచేయించుకోవాలనిఈసందర్భంగా ఆయన సూచించారు.

# ఇసుక కుప్పల వేలం

**సిర్పూర్ టి అక్టోబర్ 22 ( జనం సాక్షి)**సిర్పూర్ టి మండల కేంద్రంలోనీ మాకిడి గ్రామ శివారులో రెవెన్యూ అధికారులు ఏడి మైనింగ్ అధికారులు ఇటీవల స్వాధీనం చేసుకున్న ఇసుక డంపుకి 24-10-2024 రోజున ప్రభుత్వ నియామవళి ప్రకారం వేలం వేయుటకు నిర్ణయించారు. 5000 రూపాయలు కట్టి ధరావతు చేసి వేలం పాడి ఇసుక డంప్పు కుప్పలను పొందాలని ఎడి మైనింగ్, రెవెన్యూ అధికారులు తెలిపారు. ఇసుకను అక్రమంగా రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ శ్రీనివాస్, హెచ్చరించారు.

## రంగాయ చెరువు రిజర్వాయర్ ప్రతిపాదన ఉపసంహరించుకోవాలి



**వరంగల్ ఈస్ట్, అక్టోబర్ 21 (జనం సాక్షి)** జిల్లాలోని నల్లబెల్లి మండలం గోవిందా పూర్ శివారులోని రంగాయ ఎర్రాయ చెరువులను కలిపి రిజర్వాయర్ చేసే ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని కోరుతూ, రంగాయ చెరువు నిర్మాణ వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు ప్రాంత రైతులు వరంగల్ జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు 15 నిమిషాలు ఈరోజు ధర్నా చేశారు. గోవిందా పూర్ శివారు లోని ఈ రెండు చెరువులను రిజర్వాయర్ చేయడం వల్ల 8 గ్రామాలు 5000 పైగా ఎకరాలు పదివేల కుటుంబాలు నిరాశ్రయులయితారని ధర్నాలో పాల్గొన్న రైతులు ఆందోళన వ్యక్తం చేశారు ఈ ధర్నాలో పాల్గొన్న రైతుల ఉద్దేశించి పోరాట కమిటీ నాయకులు గూబరాజు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు గంగుల దయాకర్ రాచర్ల బాలరాజు రైతు కూలి సంఘం జిల్లా నాయకులు ఈర్లపైడి లు మాట్లాడారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2009 సంవత్సరంలోనే నాటి ఎమ్మెల్యే అయినటు వంటి దొంతి మాధవరెడ్డి రంగాయ చెరువు రిజర్వాయర్ నిర్మాణానికి పూనుకోగా ప్రజలు వ్యతిరేకించి పోరాడారని కొంతమంది పై కేసులు కూడా నమోదయాయని తర్వాత రిజర్వాయర్ నిర్మాణం ఉపసంహరించు కున్నారని వారు తెలిపారు. ఇటీవల జరిగిన దేవాదుల ప్రాజెక్టు సమీక్ష సమావేశంలో నర్సంపేట ఎమ్మెల్యే అయిన దొంతి మాధవరెడ్డి మళ్లీ రంగయ్య చెరువు చెరువును రిజర్వాయర్ చేయాలని ప్రతిపాదనను పెట్టారని దీనిపై రైతులు ఎమ్మెల్యే గారిని అడగగా కప్పదాటు మాటలు చెబుతూ తప్పించుకుంటున్నారని వారు అన్నారు. గోవిందా పూర్ శివారులోని పాత గోవిందా పూర్ కొత్త గోవిందా పూర్ మూడు చెక్కలపల్లి ఆశ్రవెల్లి లైన్ తండా మురళి నగర్ ఇట్టియ తండా లక్ష్మీ నగర్ గణేష్ నగర్ చైతన్య గ్రామాలు ముంపుకు గురై ప్రజలు నిరాశ్రయులుగా మారతారని తెలిసి కూడా నర్సంపేట ఎమ్మెల్యే ఈ ప్రతిపాదన పెట్టడం సరైనది కాదన్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణమును ఆపివేసి ఆదివాసి దళిత గిరిజన ప్రజలను ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ గారిని కలిసి వినతి పత్రం ఇవ్వగా ఇరిగేషన్ అధికారి ద్వారా సమాచారం తెలుసుకొని ఎటువంటి ప్రతిపాదన వచ్చిన మీకు సమాచారం ఇస్తామని వినతి పత్రమును ప్రభుత్వాన్ని పంపిస్తామని కలెక్టర్ గారు తెలియజేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో పరికిరత్నం, లావుడియా తిరుపతి తడక కోమల; ట్ల ప్రతాప్ బాదావత్ బాలు గుండెబోయిన తిరుపతి ఏ సదయ్య సాంబయ్య మునిగాల రమేష్ జక్కుల పుష్పమ్మ కొట్టం మమత అంబాలి లతోపాటు ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## విద్యానగర్ లో విషాదం
## కోతుల దాడిలో మహిళ మృతి



**ఖానాపూర్ అక్టోబర్ 21 (జనంసాక్షి)** నియోజకవర్గ కేంద్రంలోని విద్యా నగర్ కాలనీలో విషాదపు ఛాయలు అలుముకున్నాయి. వివరాల్లోకి వెళితే విద్యానగర్ కాలనీలో నివాసం ఉంటున్న బొంగోని లక్ష్మి సోమవారం తమ ఇంటి పైకి వచ్చిన కోతులను చెదరగొట్టేందుకు ప్రయత్నించింది. ఈ క్రమంలో కోతులు ఒక్కసారిగా తిరిగి ఆమె పైకి దాడికి దిగడంతో ఒక్కసారిగా ఆమె గుండె ఆగిపోయింది. క్షణకాలంలో ప్రాణాలు కోల్పోయిన లక్ష్మీ పార్థివ దేహం వద్ద విద్యానగర్ కాలనీవాసులు కన్నీరు మున్నీరు అవుతున్నారు. ఈ నేపథ్యంలో సంబంధిత శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు కోతుల నియంత్రణపై ప్రత్యేక చొరవ తీసుకోవాలని పట్టణవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇదివరకే ఎంతోమంది కోతుల దాడిలో గాయాలపాలైన ఘటనలు కోకొల్లలు. కోతుల దాడిలో మృతి చెందడం పట్టణంలోనే ప్రథమం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, పాలకులు స్పందించి వెంటనే కోతులను నియంత్రించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు.

## వంద శాతం ఉత్తీర్ణత పై దృష్టి పెట్టాలి
## డీఈవో రవీందర్ రెడ్డి

**ఖానాపూర్ అక్టోబర్ 21 (జనంసాక్షి)**ప్రభుత్వ పాఠశాలలో 100 శాతం ఉత్తీర్ణతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని డీఈవో రవీందర్ రెడ్డి ఉపాధ్యాయులకు సూచించారు. సోమవారం మండలంలోని మస్కాపూర్ జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామస్తుల సహకారంతో ఉపాధ్యాయుల కృషితో విద్యార్థులను సన్మార్గంలో చదివించి ఉత్తీర్ణత శాతంలో ఏమాత్రం తగ్గకుండా ప్రయత్నించడం అభినందనీయమన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా పదవ తరగతిలో 100% ఉత్తీర్ణత సాధించి జిల్లా స్థాయిలోనే గుర్తింపు సాధించిన మస్కాపూర్ పాఠశాల ఉపాధ్యాయ సిబ్బందిని ఆయన అభినందించారు. ఈ యేడు కూడా 100% ఉత్తీర్ణత ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం కేజీబీవీ పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పరీక్షా సమయంలో మసలుకోవలసిన అంశాలపై అవగాహన కల్పించారు.



## సంవత్సరం గడిచిన అందని కల్యాణ లక్ష్మి



**సిర్పూర్ టి అక్టోబర్ 22 (జనం సాక్షి)**సిర్పూర్ టి మండల కేంద్రంలోనీ తహసిల్దార్ కార్యాలయంలో అధికారులతో బిజెపి నాయకులు నేరెళ్ల అశోక్, మాట్లాడుతూ కల్యాణ లక్ష్మి చెక్కులు సంవత్సరాలు గడుస్తున్న పేద ప్రజలకు అందడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు, సంవత్సరాలు గడుస్తున్న కళ్యాణ లక్ష్మి దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయంటూ అధికారులు చెప్పడంతో పేద ప్రజలను ఆఫీస్ చుట్టూ తిప్పుకోవడం సరైనది కాదని స్థానిక బిజెపి నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ మండల అధ్యక్షుడు నలిగొండ మహేష్, బిజెపి మైనార్టీ మోర్చా నాయకులు జవిద్ హైమద్, తదితరులు ఉన్నారు.

## డ్రైన్ స్లాబ్ పనులను ప్రారంభించిన చైర్ పర్సన్



**బెల్లంపల్లి, అక్టోబర్ 21, (జనంసాక్షి )**బెల్లంపల్లి పట్టణంలో ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాల మేరకు 1వ వార్డులో సోమవారం మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత శ్రీధర్, 1వ వార్డ్ కౌన్సిలర్ సూరం సంగీత బానేష్ ఆధ్వర్యంలో 2 లక్షల రూపాయలతో సీసీ డ్రైన్ పై స్లాబ్ నిర్మాణం పనులకు భూమి పూజ చేశారు. అనంతరం ఒకటో వార్డులో నూతన జిమ్మును, పార్కును సందర్శించారు. పార్కులోని పిల్లల ఆటవస్తులు విరిగిపోవడంతో వాటిని చూసి వెంటనే రిపేరు చేయించమని కమిషనర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ శ్రీనివాస్, డీఈ సాయి కిరణ్, టీఓ ఆశ్రిత్, కాంట్రాక్టర్ పరంధాములు, బస్తీ ప్రజలు పాల్గొన్నారు.

# పోలీసు అమరవీరుల ప్రాణ త్యాగాలు చిరస్మరణీయం

## వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ



**వరంగల్ బ్యూరో, అక్టోబర్ 21 (జనం సాక్షి)** శాంతి భద్రతల పరిరక్షణకై ప్రాణత్యాగాలు చేసిన పోలీస్ అమరవీరులు ప్రజల గుండెల్లో చిరస్మరణీయం నిలిచిపోతారని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయం అమరవీరుల స్థూపం వద్ద పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని (ఫ్లాగ్ డే)ను ఘనంగా ఘనంగా నిర్వహిించారు. ఈ సందర్భంగా గత ఏడాది నుండి ఇప్పటి వరకు దేశంలో విధినిర్వహణలో మరణించిన 241మంది పోలీస్ అమరవీరుల పేర్లను అదనపు డీసీపీ రవి చదివి వినిపించారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గోన్న వరంగల్ పోలీస్ కమిషనర్ తో పాటు వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు డా.సత్య శారద , ప్రావీణ్య, కర్నల్ రవికుమార్ రవి,డిసిపిలు షేక్ ,సలీమా రవీందర్ తో పాటు అదనపు ఏ.సి.పిలు, ఏ.సి.పిలు, ఇన్స్ స్పెక్టర్లు, ఆర్. ఐలు పోలీస్ . అమరవీరుల కుటుంబ సభ్యులు, ఇతర పోలీస్ సిబ్బంది పోలీస్ అమరవీరుల స్థూపం వద్ద పుష్పాగుచ్చాలు వుంచి నివాళులు అర్పించిన పిదప, ఆర్.ఐ స్పర్జన్ సారథ్యంలో సాయుధ పోలీసులు 'శోక్ శ్రస్త్ చేసి మరణించిన పోలీసు అమరవీరులకు పోలీసు అధికారులు, సిబ్బంది, అమరవీరుల కుటుంబ సభ్యులు రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజల సేవకోసం తమ ప్రాణాలను ఆర్పించిన పోలీసులు మహనుభావులని, పోలీసు అమరవీరుల చూపిన మార్గదర్శకాన్ని అనుసరిస్తూ, ప్రజల శ్రేయస్సు కోరకు పాటు పడాలని, ప్రజల్లో మంచి పేరు రావాలంటే చిత్తశుద్ధి, నిత్, నీజాయితీతో పనిచేయాల్సి వుంటుందని పోలీసు అమరవీరుల త్యాగాలను మరువలేమని, వారు ఎల్లప్పుడు మన గుండెల్లోనే వుంటారని, వారు మన మధ్య లేనకున్నా మనం వారిని స్మరిస్తునే వుంటామని, అసువులు బాసిన అమరవీరుల కుటుంబాలను కాపాడుకోవల్సిన భాధ్యత మనందరిపై వుందని, వారికి ఎలాంటి సమస్య వున్న వారికి పోలీస్ విభాగం తరుపున పూర్తి సహకారం అందజేయడం:జరుగుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు. అనంతరం పోలీస్ కమిషనరేట్ కార్యాలయము నుండి మిషన్ హస్పటల్ వరకు నిర్వహించిన ర్యాలీలో పోలీసులు అధికారులు, సిబ్బంది పోలీసు అమరవీరుల కుటుంబ సభ్యులతో పాటు పోలీసు జాగృతి కళాబృందంసభ్యులు పాల్గోని పోలీసు అమరవీరులకు జోహర్లు అర్పించారు.

# పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివి

## బెల్లంపల్లి ఎసిపి రవి కుమార్



**బెల్లంపల్లి, అక్టోబర్ 21, (జనంసాక్షి** )పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివని బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ అన్నారు. సోమవారం బెల్లంపల్లి ఏఆర్ హెడక్వార్టర్స్ ఆవరణలో ఏర్పాటు చేసిన పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమం సందర్భంగా ముఖ్య అతిథిగా వచ్చిన బెల్లంపల్లి ఎసిపి రవికుమార్ పోలిస్ గౌరవవందనం తీసుకుని, వివిధ సంఘటనలో తీవ్రవాదులతో, అసాంఘిక శక్తులచే పోరాడి అసువులు బాసిన అమరవీరుల పేర్లను స్మరించుకుంటూ వారి జ్ఞాపకార్థం వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆశిస్తూ, అనంతరం అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్ఛము ఉంచి, అధికారులు సిబ్బంది నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా ఎసిపి రవికుమార్ మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల త్యాగలు మరువలేనివని, విధి నిర్వహణలో తమ అమూల్య ప్రాణాలను త్యాగం చేసిన పోలీసులను స్మరిస్తూ అమరవీరులకు నివాళులర్పించామన్నారు. పోలీసు అమరవీరుల కుటుంబ సభ్యులకు తాము ఎల్లప్పుడూ తోడుగా ఉంటామనీ, దేశ రక్షణలో ప్రాణం కంటే విధి నిర్వహణ గొప్పదని చాటిన అమరుల త్యాగాలు చిరస్మరణీయమని అన్నారు. సంస్మరణ దినోత్సవం రోజున మృతి చెందిన పోలీసు కుటుంబాల సభ్యులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. తీవ్రవాదం ఎక్కువగా ఉన్న సమయంలో అమరులు చేసిన ప్రాణత్యాగం ఫలితంగా ఈ రోజు మనం స్వేచ్చగా ఉన్నామని, వారి పోరాట పటిమను కొనసాగించాల్సిన అవసరం ఉన్నదని ఎసిపి అన్నారు. ఈ కార్యక్రమం లో బెల్లంపల్లి ఏఆర్ఏసీపీ సుందర్ రావు, బెల్లంపల్లి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సయ్యద్ అఫ్జలుద్దీన్, బెల్లంపల్లి ఒకటవ పట్టణ ఇన్స్పెక్టర్ దేవయ్య, తాండూర్ సిఐ కుమారస్వామి, తాళ్ళగురిజాల ఎస్ఐ చుంచు రమేష్ సబ్ డివిజన్ ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.

# అమరుల త్యాగాలు చిరస్మరణీయం

## డీఎస్పీ గంగారెడ్డి



**ఖానాపూర్ అక్టోబర్ 21 (జనంసాక్షి)** అమరులైన పోలీసు అధికారుల త్యాగాలు చిరస్మరణీయమైనవని డిఎస్పి గంగారెడ్డి అన్నారు. సోమవారం సర్కిల్ కార్యాలయ ఆవరణలో అమరవీరుల స్తూపం వద్ద నిర్వహించిన అమరుల దినోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన అమరులైన పోలీసు అధికారులకు నివాళులర్పించి మాట్లాడారు. సర్కిల్ పరిధిలో 19 మంది పోలీసు అధికారులు అసువులు బాసినట్లు తెలిపారు. విధి నిర్వహణలో భాగంగా ప్రాణాల ర్పించిన వారి త్యాగాలు ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని సూచించారు. అమర వీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకొని వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వారోత్సవాలలో భాగంగా ఓపెన్ హౌస్ తో పాటు వివిధ కార్యక్ర మాల ను నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో సిఐ సైదారావు తో పాటు సర్కిల్ పరిధిలోని ఎస్ఐలు గైక్వాడ్ రాహుల్, సాయికుమార్, కృష్ణ సాగర్ రెడ్డి, ఆర్.శంకర్, సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు ఎంపిక



**బెల్లంపల్లి, అక్టోబర్ 21, (జనంసాక్షి** )బెల్లంపల్లి ని యో జకవర్గం నెన్నెల మం డలం కోణంపేట గ్రామా నికి చెందిన ఏనుగుల రమేష్ కూతురు ఏనుగుల శ్రీనిధి రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు ఎంపికయ్యింది. కోణం పేటకు చెందిన శ్రీనిధి మందమర్రి మహాత్మా జ్యోతి రావు పూలే రెసిడెన్షియల్ పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతుంది. శనివారం సీసీసీ ప్రెస్ క్లబ్లో నిర్వహించిన 68వ జోనల్ స్థాయి కరాటే పోటీలలో అండర్ 19 విభాగంలో అత్యుత్తమ ప్రతిభ చాటి బంగారు పతకం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యింది. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన శ్రీని ధిని ప్రిన్సిపాల్ మంజుల, ఫిజికల్ డైరెక్టర్ విశాల, ఉపాధ్యాయ బృందం, తోటి విద్యార్థులు అభినంది ంచారు.

# 12వ వార్డులో అభివృద్ధి పనులు ప్రారంభించిన చైర్ పర్సన్



**బెల్లంపల్లి, అక్టోబర్ 21, (జనంసాక్షి** )బెల్లంపల్లి పట్టణం 12వ వార్డులో సోమవారం మున్సి పల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత 12వ వార్డు కౌన్సిలర్ నెల్లి శ్రీలత రమేష్ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులను ప్రారంభించారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాలతో హౌసింగ్ బోర్డ్ కాలనీలో మున్సిపల్ నిధులతో 11వ వార్డు 12వ వార్డులను కలిపే (మలబార్) నుండి హైమద్ గారి ఇంటివరకు 5 లక్షల రూపాయలతో సీసీ రోడ్ నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. హౌసింగ్ బోర్డ్ కాలనీలో కొత్తూరి శ్రీనివాస్ ఇంటి నుంచి కొత్తూరి కిరణ్ లైన్ చివరి వరకు 1.00 లక్ష రూపాయలతో సీసీ డ్రైన్ నిర్మాణం, సబ్ స్టేషన్ ఏరియాలో కృపానందం ఇంటి నుంచి సౌందర్ రాజన్ ఇంటి అవతల వరకు రూ.2.00 లక్షలతో సిసి రోడ్ నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, మున్సిపల్ డీఈ సాయికిరణ్, టీఓ ఆశ్రిత్, బస్తీపెద్దలు నెల్లి సమ్మయ్య, మాడ రవీందర్ రెడ్డి,నూనె ప్రభాకర్, దరిపెల్లి శ్రీధర్, వినోద్, పాపయ్య, హైమద్, పానుగంటి సత్తన్న, సూరం లక్ష్మీనారాయణ, పేరాల రాజమల్లు, ఈగ నర్సన్న, కట్ల అశోక్, ట్రాక్టర్ సత్తన్న, నాగారపు రామన్న, శమీమ్, తుమ్మ శ్రీనివాస్, ఆశ్రఫ్ తదితరులు పాల్గొన్నారు.

# బిల్లులు రాలేదని తాళం వేసిన కాంట్రాక్టర్



**బెల్లంపల్లి, అక్టోబర్ 21, (జనంసాక్షి** )బిల్లులు రాలేదని కట్టిన బిల్డింగుకు తాళం వేసిన ఘటన బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామంలోని బుగ్గ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో జరిగింది. బుగ్గ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో కాలక్షేప మండపం నిర్మాణం జరిగింది. అనధికారంగా ప్రతి సోమవారం దేవస్థానం కాలక్షేప మండపంలో దాతల సహకారంతో అన్నదానం ఏర్పాటు చేస్తారు. కాలక్షేప మండపానికి సంబందించిన పనులు పూర్తయినా బిల్లులు రాకపోవడంతో సబ్ కాంట్రాక్టర్ సమ్మయ్య కాలక్షేపం మండపానికి తాళం వేశాడు. ప్రతి సోమవారంలాగే ఈసోమవారం అన్నదానం చేయడానికి వచ్చిన దాతలకు తాళం వేసి ఉన్న కాలక్షేప మండపం కనబటంతో అరుబయట అన్నదానానికి సంబందించిన సామాగ్రి పెట్టుకొని ఉన్నామని ఆలయ కమిటీ చైర్ పర్సన్ మసాడి శ్రీదేవి శ్రీరాములు అన్నారు. అధికారులు స్పందించి వెంటనే కాలక్షేప మండపం అందుబాటులోకి తేవాలని అన్నారు.

# అయోడైజ్డ్ ఇప్పుడే వాడుదాం

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్ గుగులోతు రవికుమార్



**మరిపెడ అక్టోబర్ 21 జనం సాక్షి**ప్రపంచ అయోడిన్ లోప రుగ్మాతల నివారణ దినోత్సవ 2024 సందర్భంగా సోమవారం మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి ఆధ్వర్యంలో అయోడైజ్డ్ ఉప్పు నే వాడాలని అదికూడా ప్రతి రోజు 5 గ్రాములకే పరిమితం చెయ్యాలి. ప్రపంచం మొత్తం జనాభా లో 30% మంది అయోడిన్ లోపం మరియు దాని వలన వచ్చే సమస్య లతో బాధ పడుతున్నారు. జీవ క్రియ లకు అవసరమైన సూక్ష్మ మూలకలలో అయోడిన్ ముఖ్యమైనది. ఇది మన గొంతు భాగంలో ఉన్న థైరాయిడ్ గ్రంధి ఉపయోగించుకొని థైరాక్సిన్ హార్మోన్ లు చేస్తుంది.అయోడిన్ మూలక ఆధారమైన జీవక్రియలు గర్భస్థ శిశువు కు గర్భిణీ స్త్రీ లకు, పాలిచ్చే తల్లుల కు మరియు చిన్న పిల్లల ఎదుగుదలకు చాలా అవసరం. పుట్టిన పిల్లలు అయోడిన్ లోపం వలన వయస్సు పెరిగే కొద్దీ చురుకుధనం లేకపోవడం, పెరుగుదల లోపం, జ్ఞాపకశక్తి తగ్గి చదువులో వయసు కు తగ్గ ప్రతిభ చూపించలేకపోవటం కానబడుతుంది. తద్వారా సామాజిక, ఆర్థిక పురోభివృద్ధి పై ప్రభావం చూపిస్తుంది.కాబట్టి అయోడైజ్డ్ ఉప్పు వాడడం వల్ల గర్భస్రవం,మృత శిశు జననం, జనన లోపాలు, అసంపూర్ణ పిండ మెదడు అభివృద్ధి, తక్కువ మానసిక మరియు శారీరక పెరుగుదల, గాయిటర్, తక్కువ ప్రజ్ఞ స్థాయి, తక్కువ అభ్యసన సామర్థ్యలు నివారించవచ్చుని డాక్టర్ రవి తెలిపారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ స్వామి, సూపెర్వైసోర్ కృష్ణ, సుదర్శన్,శ్రీదేవి, ఆశ ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివి

**బోథ్ అక్టోబర్ 21(జనంసాక్షి)** పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ సందర్భంగా సోమవారం బోథ్ పోలీసులు అమరులకు నివాళులర్పించారు.అనంతరం సిఐ రమేష్ ఆధ్వర్యంలో నాగభూషణం తదితర పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి పోలీస్ అమరుల సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమం లో ఎస్ఐ ప్రవీణ్, మధుకృష్ణ,పోలీస్ సిబ్బంది,పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తద?

## ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని ఏబీవీపి ధర్నా




**తొర్రూరు టౌన్, అక్టోబర్ 21 (జనంసాక్షి):**పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్లు మరియు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈరోజు తొర్రూరు పట్టణంలో స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద ఏబీవీపి ధర్నా చేపట్టడం జరిగింది. ఈసందర్భంగా ఏబీవీపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గంగాధారి సిద్దు మాట్లాడుతూ గత మూడేళ్లగా విద్యార్థులకు స్కాలర్ షిప్లు మరియు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోందని,పేద , మధ్యతరగతి మరియు ఆర్థికంగా వెనుకబడిన వర్గాల విద్యార్థులు కేవలం స్కాలర్ షిప్ మీదనే ఆధారపడి ఉన్నత విద్య అభ్యసిస్తున్నారని అలాంటి వారికి ఉన్నత విద్య ను దూరం చేసేలా ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను చెల్లించకుండా నిర్లక్ష్యం చేయడం దుర్మార్గం అని ఆవేదన వ్యక్తంచేశారు.ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను చెల్లించకపోవడం మూలంగా రాష్ట్ర వ్యాప్తంగా వేలాది జూనియర్ ,డిగ్రీ, మరియు ఇంజనీరింగ్ కళాశాలలు మూత పడ్డాయని వాటిపై ఆధారపడ్డ వేలాదిమంది నిరుద్యోగులు రోడ్డున పడ్డారు అని, ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏబీవీపి నాయకులు మహేష్,రవి, గణేష్, మనోజ్, కార్తీక్,సాయి, శ్రీకాంత్, శివ, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం

◆ దేశ రాష్ట్ర భద్రత కొరకు ప్రాణాలర్పిస్తున్న పోలీసులు ◆ ఆదర్శ నగర్ కాలనీ షటల్ టీం రక్త దానం



**కాటారం, అక్టోబర్ 21 (జనంసాక్షి):** పోలీస్ అమరుల దినోత్సవం సందర్భంగా పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో రక్త దాన శిబిరం నిర్వహించారు, జిల్లా ఎస్పి కిరణ్ ఖారే పిలుపు మేరకు కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య ఆధ్వర్యంలో ఆదర్శ నగర్ కాలనీ షటల్ టీం రక్తదాన శిబిరం లో రక్తదానం చేశారు. ఈ సందర్భంగా కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య అమరులు అయినా పోలీసులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య మాట్లాడుతూ దేశ, రాష్ట్ర శాంతిభద్రతల విషయం లో పోలీసులదే కీలక పాత్ర అని ప్రాణాలను సైతం లెక్క చేయకుండా తమ విధులను నిర్వహిస్తారని అన్నారు. యువ పోలీసులు అమరులు అయినా పోలీసులను ఆదర్శంగా తీసుకోవాలి అన్నారు. రక్త దానం అనేది ప్రాణ దానం లాంటిది అని అన్నారు . పేషంట్లకు అత్యవసర సమయంలో రక్తం అవసరం ఉంటే ఎట్టి పరిస్థితులలో అయినా రక్త దానం చేసి ప్రాణాన్ని నిలబెట్టవచ్చు అని ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ సందర్భంగా రక్త దానము చేసిన వారిలో కాటారం మాజీ ఎంపీపీ పంతకని సమ్మయ్య, మాజీ ఎంపీటీసీ కుమ్మరి అశోక్, భూపెల్లి రాజు, కొండగొర్ల రాంనారాయణ, ఆత్మకూరి కుమార్, మరుపాక రాజేంద్ర ప్రసాద్, గూడెపు సురేందర్ పంతకాని వినయ్ తదితరులు పాల్గొన్నారు. రక్త దానం చేసిన సభ్యులను కాటారం డి.ఎస్.పి రామ్మోహన్ రెడ్డి ,సిఐ నాగార్జున రావు, ప్రత్యేకంగా అభినందించారు.

## రైతులకు గిట్టుబాటు ధర అందించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

◆రాష్ట్ర అటవీ పర్యావరణ శాఖ మాత్యులు కొండా సురేఖ◆ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి

◆ ప్రతి బస్తా కొనుగోలు చేస్తాం



**వరంగల్బ్యూరో,(జనంసాక్షి) :**రైతులకు గిట్టుబాటు ధర అందించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర అటవీ పర్యావరణ శాఖ మాత్యులు కొండా సురేఖ తెలిపారు. వరంగల్లోని ఏనుమా ముల మార్కెట్ యార్డ్లో వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యం లో ఏర్పాటుచేసిన సిసిఐ ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాన్ని సోమవారం రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద లతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆసియా ఖండంలోనే రెండవ అతిపెద్దదైన వరంగల్ వ్యవసాయ మార్కెట్లో పత్తి కొనుగోలు కేంద్రాన్ని దేశంలోనే మొదటగా ప్రారంభించుకోవడం సంతోషదా యకమన్నారు.రైతు సంతోషంగా ఉంటేనే దేశం సంతోషంగా ఉంటు ందని దృఢంగా నమ్మి దిగంత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా, గిట్టుబాటు ధర, సబ్సిడీ మీద విత్తనాల పంపిణీ, ఇండస్ట్రియల్ పాలసీని తీసుకురావడం వల్ల రైతులకు ఎంతో మేలు జరిగిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ఇందిరమ్మ రాజ్యంలో రైతు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ ముందుకు వెళ్తున్నామన్నారు.రైతులు నాణ్యమైన పత్తిని మార్కెట్ కు తీసుకొచ్చి గరిష్ఠ ధరను పొందాలని మంత్రి కొండా సురేఖ చెప్పారు. ఏనుమాముల మార్కెట్ కు వచ్చిన పత్తి బస్తాను కొనుగోలు చేస్తామని, రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని సూచించారు. తేమను దృష్టిలో ఉంచుకొని ధర నిర్ణయించడం జరుగుతున్నందున, తేమ వల్ల రైతులు నష్టపోకుండా పరిశీలించేందుకు కమిటీని వేయడం జరిగిందన్నారు. ప్రతి విక్రయించిన మూడు రోజుల్లోనే సంబంధిత రైతు బ్యాంక్ అకౌంట్కు నేరుగా డబ్బులు జమవుతాయన్నారు. వర్ధన్నపేట శాసనసభ్యులు కెఆర్ నాగరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతు పక్షపాతి అని, రైతుల సంక్షేమం కొరకు రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రైతు రుణమాఫీ చేస్తున్న ఘనత రాష్ట్ర ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా పత్తి కొనుగోలు చేయాలని అధికారులకు సూచించారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా 27 కొనుగోలు కేంద్రాలను గుర్తించి మొదటి విడతలో 14 కేంద్రాలను వరంగల్ తూర్పు, వర్ధన్నపేట నియోజకవర్గాల్లో ప్రారంభించుకుంటున్నామని, మిగిలిన నర్సంపేట నియోజకవర్గంలోని కొనుగోలు కేంద్రాలను వారంలోగా ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సులోచన, పోశాల పద్మ, భోగి సువర్ణ, చింతకుల అనిల్, ఉమా దామోదర్ యాదవ్, ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి, సిసిఐ జనరల్ మేనేజర్ అర్జున్ దుబే,మార్కెటింగ్ శాఖ జెడి శ్రీనివాస్ డిప్యూటీ డైరెక్టర్ పద్మావతి, సురేఖ, కాటన్ కొనుగోలు అధికారి కృష్ణారెడ్డి, వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, మార్కెటింగ్ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మిరపలో నులిపురుగు,వడ తెగులును గుర్తించిన వ్యవసాయ అధికారులు

◆ నివారణ చర్యలకై సలహాలు సూచనలు



**రేగొండ(కొత్తపల్లి గోరి) (జనంసాక్షి):** మండలంలోని వెంకటేశ్వర్ల పల్లి గ్రామంలో చెరిపోతుల సాంబయ్య మిరప క్షేత్రాన్ని మండల వ్యవసాయ శాఖ అధికారులు వాసుదేవ రెడ్డి, జి సారయ్య, ఉద్యానశాఖ అధికారిఏ. సునీల్ కుమార్ సోమవారం సందర్శించారు.ఈ సందర్భంలో మిరప పంటలో నులిపురుగుల బెడద,వడలు తెగులు సమస్యలను గుర్తించినట్లు వారు తెలిపారు ప్రస్తుతం వాతావరణంలో వస్తున్న మార్పుల వలన ఈ తెగులు నులిపురుగుల బెడద,మిరప మొక్కలను వాడిపోయేలాగ చేసి, తద్వారా ఎండి పోయేట్లుగా చేస్తుందని వారు వివరించారు. దీని నివారణకై ఐదు కిలోల ఫ్యూరడాన్ 3g గుళికలను, 10 కిలోల సన్నటి ఇసుకలో కలిపి మొక్క మొదలలో చల్లడంతో పాటుగా, మూడు కిలోల తైసిలోమైసిస్ అనే బయో ఏజెంట్ ని,100 కిలోల వేప పిండిలో గాని లేదా పశువుల ఎరువులో గాని కలిపి మొక్క మొదలలో చల్లడము గాని, సుడోమోనాస్ జీవ శిలీంద్రాన్ని 100 కిలోల పశువుల ఎరువులు కలిపి తోటలో చల్లుకోవడం వలన వీటి బెడదను కొంతవరకు నివారించవచ్చున్నారు.అలాగే ఈ సమస్యను గుర్తించిన వెంటనే నీటి తడులను ఆపవలసిందిగా సదరు రైతుకు తెలిపారు.ఈ సందర్భంలో రైతు చెరుపోతుల సాంబయ్య,రాజు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ గిరిజన గురుకుల సంక్షేమ కళాశాల ప్రిన్సిపల్ సన్మానం



**కాటారం, అక్టోబర్21(జనంసాక్షి):** స్థానిక తెలంగాణ గిరిజన సంక్షేమ కళాశాల బాలురు కాటారం ప్రిన్సిపల్ గారైన శ్రీ బి లాలు గారు గిరిజన గురుకులాల కార్యదర్శి ఆదేశాల మేరకు గురుకులాల పర్యవేక్షణ సౌలభ్యం కొరకు భూపాలపల్లి జిల్లా సమన్వయ అధికార డిసిఓగా నియమితులైన సందర్భంగా తెలంగాణ గిరిజన గురుకుల సంక్షేమ కళాశాల బాలుర కాటారం బోధన బోధనేతర సిబ్బంది మరియు స్థానిక బాలికల కళాశాల బోధన బోధన సిబ్బంది ఆధ్వర్యంలో పుష్పగుచ్ఛం శాలువాతో ఘనంగా సన్మానిస్తూ శుభాకాంక్షలు తెలియజేసినారు ఈ కార్యక్రమంలో స్థానిక బాలుర కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రాజేందర్ గారు జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ మాధవి గారు బలరాములు వెంకటయ్య రజనీకాంత్, వేల్పుల సంపత్ కే రాజయ్య పి డి మహేందర్ పి ఈ టి మంతెన శ్రీనివాస్ కోచ్ వెంకట్ అధ్యాపక ఉపాధ్యాయ బోధన సిబ్బంది మరియు బోధ నేతర సిబ్బంది జక్కు వీరయ్య, గట్టు రవీందర్, అల్లం మల్లయ్య, పెండ్యాల సత్యనారాయణ, బీసుల శ్రీనివాస్ తదితరులు అలాగే బాలికల కళాశాల ప్రిన్సిపాల్ N. నాగలక్ష్మి వైస్ ప్రిన్సిపాల్ M సరిత,జీతీ జఱఎవ ప్రిన్సిపాల్. కల్పన ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## విద్య హెర్బ్స్ దాతృత్వం

◆ పాఠశాలకు సభావేదిక ఏర్పాటు కంప్యూటర్లు, సౌండ్ సిస్టమ్ అందజేత

◆ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధే విద్య హెర్బ్స్ ఆకాంక్ష




**మరిపెడ,(జనంసాక్షి):** మరిపెడలోని విద్య హెర్బ్స్ సంస్థ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరిపెడకు మూడు లక్షల రూపాయల వ్యయంతో పాఠశాల సభావేదికను నిర్మించి ఇచ్చినారు.సోమవారం లక్ష రూపాయల విలువగల కంప్యూటర్స్, సౌండ్ సిస్టమ్ సామాగ్రి ప్రధానోపాధ్యాయులు అనంతరావుకి సంస్థ జనరల్ మేనేజర్ రాజేష్ , డిప్యూటీ మేనేజర్ శివ కేమిశెట్టి , అకౌంటెంట్ వసంత్ , కంపెనీ ప్రతినిధి శ్రావణ్ లు అందించారు. ఈ సందర్భంగా విద్య హెర్బ్స్ జనరల్ మేనేజర్ రాజేష్ మాట్లాడుతూ విద్య హెర్బ్స్ ఫౌండర్ ప్రెసిడెంట్ శ్రీ శ్యామ్ ప్రసాద్ దాతృత్వం తో ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి పరచాలన్న వారి ఆకాంక్ష మేరకు సభావేదికను నిర్మించి ఇచ్చామని, బాలికల అవసరాలకు తగినట్లుగా ఆధునిక మరుగుదొడ్లను త్వరలో ఏర్పాటు చేస్తామని అన్నారు. ప్రధానోపాధ్యాయులు అనంతరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతం ద్వా రానే సమాజ అభివృద్ధి జరుగుతుందని, విద్య హెర్బ్స్ సంస్థ పాఠశాల అభివృద్ధికి ముందుకు రావడం సంతోషదాయకమని, పాఠశాలకు కావలసిన అన్ని వసతులు కల్పిస్తున్నందుకు గాను విద్యార్థులతో పాఠశాల ఉపాధ్యాయుల తరఫున వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో స్టాఫ్ సెక్రెటరీ రాంమోహన్ ఉపాధ్యా య బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు



రాయపర్తి,అక్టోబర్ 21(జనంసాక్షి):రాయపర్తి మండలం బాల్ నాయక్ తండ కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు జుమ్మలాల్ అన్న కూతురు మంజుశ్రీ రాజేందర్ ల వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ మండల నాయకులు. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రేడ్డి,మండల ఉపాధ్యక్షులు భూక్యా సమ్మయ్య,మండల నాయకులు రెంటాల గోవర్ధన్ రెడ్డి,ఐరెడ్డి ఎల్లా రెడ్డి,చిర్రా మల్లయ్య,కిషన్ నాయక్,దేదావత్ రామ,పరమేష్,సురేందర్,లక్ష్మణ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పర్యటనలో ప్రజాదరణ కరువు

- పార్టీలో వర్గ విభేదాలు కారణమని తెలపకనే తెలుస్తోంది
- మొక్కుబడిగా నిర్వహించిన ప్రజలతో ముఖాముఖి
- అధికారుల అలసత్వం, నాయకుల మందగొండితనం కారణం అంటున్న ప్రజలు

వాజేడు, అక్టోబర్ 21,(జనంసాక్షి): వాజేడు. ములుగు జిల్లా వాజేడు మండలంలో సోమవారం భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు పర్యటించారు. వివిధ గ్రామపంచాయతీలో ఏర్పాటుచేసిన ప్రజల ముఖాముఖి సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలు తమ సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని కోరగా పేరూరు గ్రామ పంచాయతీ ప్రజలు తమ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని పదేపదే చెప్తున్నా తమకు న్యాయం జరగడం లేదని కోరారు. అనంతరం ధర్మవరం చింతూరు గ్రామపంచాయతీలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆరు గ్యారెంటీలు అమలు కావడం లేదని ప్రజలు నిలదీశారు. విద్యుత్తు 200 యూనిట్లు కూడా పూర్తిస్థాయిలో ఉచితంగా రావట్లేదని అన్నారు. చెరుకూరు ధర్మవరం ప్రధాన రహదారి మరమ్మతు చేయడం లేదని అన్నారు.ప్రభుత్వాలు మారిన తమ సమస్యలు పరిష్కారం కావడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. చింతూరు గ్రామపంచాయతీలో ప్రజలు పెద్దగా సమావేశంలో పాల్గొనకపోవడం చర్చనీయాంశంగా మారింది. కాగా ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు ప్రజా సమస్యలను త్వరితగతిన పూర్తి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు.

## విద్యార్థుల పెండింగ్ స్కాలర్షిప్ విడుదల చేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్



పరకాల,అక్టోబర్ 21 (జనంసాక్షి):తెలంగాణ రాష్ట్రంలోని విద్యాసంస్థల్లోని విద్యార్థుల పెండింగ్ స్కాలర్షిప్లను విడుదల చేయాలని కోరుతూ సోమవారం రోజున ఎస్ఎఫ్ఐ పరకాల పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలో ధర్నా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో 8000 కోట్లకుపై పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీఎంబర్స్మెంట్లను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులతో కలిసి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీగా వెళ్లి ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా ఉపాధ్య క్షులు బొచ్చు కళ్యాణ్ మాట్లాడుతూ రాష్ట్రంలో 2019 నుండి ఇప్పటివరకు స్కాలర్షిప్ ఫీజు రైమండ్స్ మెంట్లు విడుదల కాక ప్రింటింగ్ లో ఉండడంతో ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదువుకుంటున్నటువంటి విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని తమ కోర్సులు పూర్తి చేసుకున్న తర్వాత సర్టిఫికెట్లు తీసుకోవడంలో ఇబ్బందులు పడుతున్నారని వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ,ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో పరకాల మండల అధ్యక్షు డు మడికొండ ప్రశాంత్ మండల నాయకుడు హేమంత్ పట్టణ అధ్యక్షుడు బొచ్చు ఈశ్వర్ పట్టణ కార్యదర్శి సాయి తేజ, వరుణ్, వినయ్, అరుణ్, శాంతి కుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని గుర్తు తెలియని వృద్ధుడి ఆత్మహత్య



పాలకుర్తి, అక్టోబర్ 21(జనంసాక్షి): ఉరి వేసుకుని గుర్తు తెలియని వృద్ధుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదివారం రాత్రి మండలంలోని మైలారం గ్రామ శివారులో చోటుచే సుకుంది. సోమవారం పాలకుర్తి ఎస్సై లింగారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మైలారం గ్రామ శివారులో గల మామిడి తోటలో గల కొట్టంలో ఉరి వేసుకుని మృతి చెందాడని తెలిపారు. స్థాని కుల సమాచారం మేరకు సంఘటన స్థలానికి చేరుకోగా కుట్టంలో ఉరి వేసుకుని వేలాడు చున్నాడని తెలిపారు. మృతుడికి మెరూన్ కలర్ షర్టు, నల్ల పాయింటు తోపాటు తెల్ల గడ్డం ఉం దని అన్నారు. గుర్తుతెలియని వ్యక్తిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, శవ పంచ నామా అనంతరం జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించామని ఎస్సై లింగారెడ్డి తెలిపారు. వివరాల కోసం పాలకుర్తి పోలీసులను సంప్రదించాలని అన్నారు.

## 26న మాదిగల ధర్మ యుద్ధ మహసభను విజయవంతం చేయండి



పర్వతగిరి, అక్టోబర్ 21 (జనంసాక్షి):స్థానిక వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఎం. ఎస్. పి.అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమాన్ని MSP జిల్లా జిల్లా ఉపాధ్యక్షులు జిల్లా ధర్మయ్య మాదిగ అధ్వర్యంలో నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగాలి MSP రాష్ట్ర నేత బిర్రు మహేందర్ మాదిగ గారులి హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా దేశంలోనే మొదటిసారి తానే వర్గీకరణ చేస్తానని అవసరమైతే గతంలో ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్ లకు ప్రత్యేకంగా ఆర్డినెన్స్ ను తీసుకువచ్చి మాదిగలకు న్యాయం చేస్తానని చెప్పి రెండు నెలలు గడుస్తున్న చేయకపోగా కమిటీలు కమిషన్ల పేర్లతో కాలయాపన చేస్తూ మాదిగలను నమ్మించి మోసం చేయడం మరియు గ్రూప్-1 గ్రూప్-2 తో పాటు డిసెంబర్ నాటికి లక్ష ఉద్యోగాలు భర్తీ చేస్తానని చెబుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్గీకరణ లేకుండానే వాటిని పూర్తిచేసే పనిలో ఉన్నారని మాదిగలను మోసం చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ఖండిస్తూ గౌరవ మహాజన నేత మంద కృష్ణ మాదిగ గారి తెలంగాణలో ఉన్న ఉమ్మడి జిల్లాల్లో పర్యటనలో భాగంగా ఈ నెల 26 న ఉమ్మడి వరంగల్ జిల్లా ధర్మ యుద్ధ మహసభను జిల్లాలోని ప్రతి ఒక్క మాదిగ విద్యార్థి, నిరుద్యోగులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని స్పష్టం చేశారు. ఈ కార్య క్రమంలో ఎమ్మార్పీఎస్. వరంగల్ జిల్లా సీనియర్ నాయకులు గోలి సుధాకర్ మాదిగ జిల్లా ధర్మయ్య మాదిగ కాసర్ల రాములు మాదిగ జిల్లా అనిల్ మాదిగ హర్షం బాబు మాదిగ సీనపల్లి వెంకన్న మాదిగ చిర్రా ఎల్లయ్య మాదిగ జిల్లా కృష్ణ మాదిగ చల్ల రాజు మాదిగ హర్షం కుమార్ మాదిగ కొయ్యల రవికుమార్ మాదిగ తదితరులు పాల్గొన్నారు

## హైదరాబాద్ నిరసన దీక్షకు తరలన ఫంబాల కులస్తులు

- పంబాల కుల సంఘం రాష్ట్ర కోశాధికారి బత్తుల శ్రీనివాస్
- ఫోటో రైటప్: నిరసన కార్యక్రమానికి వెళ్లిన పంబాల కులస్తులు



వరంగల్, ప్రతినిధి,అక్టోబర్ 21 (జనంసాక్షి):హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద జరుగుతున్న ఎస్సీ ఉపకులాల నిరసన దీక్షలో ఉమ్మడి వరంగల్ జిల్లా పంబాల కులస్తులందరు అధిక సంఖ్యలో తరలి వెళ్లనట్లు రాష్ట్ర కోశాధికారి బత్తుల శ్రీనివాస్ వెల్లడించారు. సోమవారం ధర్నాచౌక్ వద్ద పంబాల కుల సంఘం రాష్ట్ర కోశాధికారి బత్తుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని ప్రదర్శించినట్లు అయన తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ, పంబాల కులస్తులందరినీ ఎస్సీ పంబాలగా ప్రభుత్వం గుర్తించాలని ఆయన అన్నారు. ఎస్సీఏలో పంబాల కులస్తులను చేర్చాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కుల ధ్రువీకరణ పత్రాలను ఆర్ డీవో వద్ద నుండి కాకుండా, మండల తహసిల్దార్ వద్ద నుండి ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఆయా గ్రామాల నుండి నిరసన దీక్షకు తరలివచ్చిన పంబాల కులస్తులందరికీ బత్తుల శ్రీనివాస్ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంబాల కుల వృత్తి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల పాండు, హనుమకొండ జిల్లా పంబాల సంఘం అధ్యక్షుడు గడ్డం భార్గవ్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు రౌతు హరికృష్ణ, రాష్ట్ర ప్రచార కార్యదర్శి గడ్డం రాజయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తుల భూపాల్ రాజు హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు గడ్డం విజయేందర్, గడ్డం కుమార్, గడ్డం అశోక్, బత్తుల రామకృష్ణ, కొండూరు సత్యనారాయణ, గడ్డం వెంకటరమణ, బోడ దేవేందర్, బోడ విజయేందర్, తదితరులు, పాల్గొన్నారు.

## అయోడిన్ లోప రుగ్మతల నివారణకు చర్యలు

- జిల్లా వైద్యాధికారి డా.అలెం అప్పయ్య





ములుగుప్రతినిధి,అక్టోబర్21(జనంసాక్షి): తెలంగాణ ప్రభుత్వ కుటుంబ సంక్షేమ కమిషనర్ ఆదేశానుసారం, రాష్ట్రవ్యాప్తంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వివిధ స్పెషలిస్ట్ డాక్టర్ల సేవలను ప్రజలకు అందించుటకు చేస్తున్న ప్రయత్నంలోని భాగంగా, సోమవారం ములుగు జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరిండెంట్ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య ఆధ్వర్యంలో క్లినికల్ హెచ్వోడీస్ (జనరల్ మెడిసిన్, జనరల్ సర్జన్, పీడియాట్రిక్, ఆర్థోపెడిక్, ఈ ఎన్ టీ ) మున్నగు వారితో కన్వర్జెన్సీ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు వారంలో మూడు రోజులు అనగా సోమ, మంగళ, గురు వారాలలో అందుబాటులో ఉన్న స్పెషలిస్ట్ డాక్టర్ల సేవలు ఇవ్వడం కొరకు ప్రణాళిక తయారు చేయడం జరిగింది. తదుపరి ప్రభుత్వ ఆదేశాలు అందిన తర్వాత పూర్తి కార్యాచరణను అమలు చేయడం జరుగుతుందని మీటింగ్లో చర్చించడం జరిగింది.ప్రపంచ అయోడిన్ లోప రుగ్మతల నివారణ దినోత్సవం కార్యక్రమం" నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ అయోడిన్ ఉప్పు వల్ల లాభాలను వివరిస్తూ, మంచి శారీరక మానసిక ఆరోగ్యం పెంపొందుతదని, సరైన పెరుగుదల ఉంటుందని, పిల్లలు చురుకుతనం, మంచి జ్ఞాపకశక్తి, చదువు వయసుకు తగ్గ ప్రతిభను చూపుతారని వివరించారు. అలాగే అయోడిన్ లోపం వల్ల గర్భస్రావం, మృత శిశువు జననం, గొంతు వాపు, అతి తక్కువ బరువుతో పుట్టే శిశువులు, మరుగుజ్జుతనం, బుద్ధి మాంద్యం మొదలగునవి పిల్లలలో గమనిస్తామని వివరించారు . ఈ అయోడిన్ ఉప్పు రుగ్మతల వల్ల కలిగే లాభనష్టాలను ప్రజలలో అవగా హన కార్యక్రమాల ద్వారా అయోడిన్ ఉప్పును ఉపయోగించేటట్లు చేయవచ్చునని డిఎంహె చ్ఓ డాక్టర్ అప్పయ్య తెలిపారు. ఈ కార్యక్ర మంలో జిల్లా ప్రధాన అస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ జగదీష్, జనరల్ మెడిసిన్ ప్రొఫెసర్ బిక్షపతి రావు, చంద్రశేఖర్, ఆర్థోపెడిక్ డాక్టర్ ప్రకాష్, పీడియాట్రిషన్ డాక్టర్ సుధాకర్, జనరల్ సర్జన్ డాక్టర్ వినయ్ బాబు, గైనిక్ ప్రొఫెసర్ డాక్టర్ ఉషారాణి, జిల్లా అసంక్రమిక వ్యాధుల నివారణ అధికారి డాక్టర్ పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

◆ జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్



**మహబూబాబాద్ బ్యూరో, అక్టోబర్ 21 (జనంసాక్షి):** కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పోతో కలిసి జిల్లా కలెక్టర్ అద్వైత కుమార్ సింగ్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు మండలం కంటాయి పాలెం గ్రామంకు చెందిన కొండ భారతమ్మ, తన భూమి సర్వే నిర్వహించి హద్దులు నిర్ణయించవలసిందిగా దరఖాస్తు చేశారు. ఇనుగుర్తి మండల కేంద్రంకు చెందిన బోయిన శంకరయ్య తనకు పక్షవాతం వచ్చిందని సదరం సర్టిఫికెట్ ఇప్పించుటకు కోరియున్నారు. నెల్లికుదురు మండలం, రావిరాల గ్రామం కు చెందిన, దొంగర శ్రీలత తనకు బోధ కాలు ఉందని పెన్షన్ మంజూరికి దరఖాస్తు చేసుకున్నారు. ఇస్రావత్ తండాకు చెందిన, కిషన్, రుణమాఫీ పథక లో తనకు అవకాశం కల్పించాలని దరఖాస్తు చేశారు. ఇలా రెవెన్యూ, పంచాయతీరాజ్, వ్యవసాయ శాఖ, దివ్యాంగుల సంక్షేమ శాఖ, తదితర విభాగాలకు చెందిన (114 )దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు, దరఖాస్తులను సంబంధిత విభాగాల అధికారులకు పంపి పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించుటకు తగు ఆదేశాలు జారీ చేశామన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన్ రాజు, ఏడి ఎస్ఎల్ఆర్ ఏ. నరసింహమూర్తి, డిసిఓ వెంకటేశ్వర్లు, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహస్వామి, డిప్యూటీ జడ్పీ సీఈవో నర్మద,డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, డిఏఓ విజయనిర్మల, డీడీ గ్రౌండ్ వాటర్ సురేష్, ఈఈ ఆర్అండ్బి భీమ్లానాయక్, డిఇఓ రాజేశ్వర్,డివిఎచ్ఓ డాక్టర్ కిరణ్ కుమార్, ఏడి హార్టికల్చర్ జి.మరియన్న, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సంతాప ర్యాలీ నిర్వహించిన ఆటో డ్రైవర్లు



**స్టేషన్‌ఘన్పూర్,అక్టోబర్21,(జనంసాక్షి)** :మండలంలోని తాటికొండలో ఆటో డ్రైవర్ మారపాక విజయ్ మృతి చెందడం జరిగింది. తోటి డ్రైవర్ మృతి చెందడంతో సర్దార్ సర్వాయి పాపన్న ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లు, ఓనర్లు గ్రామంలో సంతాప ర్యాలీ నిర్వహించారు. విజయ్ అమరహే అంటూ నినాదాలు చేస్తూ గ్రామంలో ర్యాలీ నిర్వహించి ఒక్కరోజు ఆటోల బంద్ పాటించారు. విజయ్ అంతిమయాత్రలో డ్రైవర్లు, కుటుంబ సభ్యు లు, బంధువులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్దార్ సర్వాయి పాపన్న ఆటోయూని యన్ గౌరవ అధ్యక్షుడు ఎండి సాజిత్, అధ్యక్షుడు మారపాక కుమార్,ఉపాధ్యక్షుడు బిట్ల నరేష్, కార్యద ర్శి మారపాక స్వామి, సభ్యులు మారపాక శ్రీను, మార పాక శ్రీనివాస్ , మారపాక వీరస్వామి, మారపాక ప్రేమ్ కుమార్, ఎండి ఎజాస్, పందుగ పరుశురాం, బొంగోని ప్రవీణ్, ఎం మురళి, బాణాల రాజు, ఇస్రం సారయ్య, బండి విఠల్,కావటి రాజు,తాటికాయల రాజు (ఏబీటీ), నారబోయిన రామాంజనేయులు, పందుగ రాజేందర్,మరపాక రామచంద్రు (ఆజాద్), బొల్లు శ్రీనివాస్,రాజు, బూస శంకర్, ఎదునూరి రాజ్ కుమార్, మారపాక సుధాకర్,స్వామి,కృష్ణ, అఖిలాష్,మారపాక కిష్టయ్య (బద్రి), ఆకారపు ప్రవీణ్ కుమార్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పోలీస్ అమర వీరుల సంస్మరణ దినోత్సవం






**మహబూబాబాద్ బ్యూరో, అక్టోబర్21(జనంసాక్షి):**మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ శ్రీ అద్వైత్ కుమార్ సింగ్, జిల్లా ఎస్పీసుధీర్ రాంనాథ్ కేకన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా వివిధ శాఖలకు చెందిన 214 మంది పోలీస్ అధికారులు ఉగ్రవాదులు, తీవ్రవాదులతో పోరాడి దేశ రక్షణ కోసం అమరులయ్యారని, ఈ పోలీస్ అమర వీరుల త్యాగాలను మనమందరం అనుక్షణం సంస్మరించుకుంటూ దేశ రక్షణ కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని ఆకాంక్షించారు. ఈనెల 21 నుండి వారం రోజులపాటు పోలీస్ అమరావరులను స్మరించుకుంటూ వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నమన్నారు. అనంతరం అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య దేశ వ్యాప్తంగా అమరులైన పోలీస్ అధికారుల పేర్లు చదివి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశ రక్షణలో ప్రాణాలు వదిలిన పోలీసు అమరవీరులకు ఏమి చేసిన రుణం తర్చుకోలేమని అన్నారు. పోలీసులు ప్రజలకు చేసే సేవలను కొనియాడారు. 1960 జనవరిలో జరిగిన రాష్ట్రాల పోలీసు ఇన్స్పెక్టర్ జనరల్ సమావేశంలో ప్రతి అక్టోబర్ 21ని పోలీసు అమర వీరుల సంస్మరణ దినం (ఫ్లాగ్ డే) గా పాటించాలని నిర్ణయించారు. నాటి నుండి అక్టోబర్ 21వ తేదిని పోలీసు సంస్మరణదినం (ఫ్లాగ్ డే)గా జరుపుకుంటున్నాం అన్నారు. మహబూబాబాద్ జిల్లా పోలీస్ శాఖ ఇటీవల వచ్చిన వరదలలో ప్రాణాలు పణంగా పెట్టి ప్రజలను రక్షించారాని కొనియాడారు. అనంతరం జిల్లా కలెక్టర్, ఎస్పీ , అధికారులు, పోలీస్ అధికారులు అమర వీరుల స్తూపం వద్ద పుష్ప గుచ్చం ఉంచి నివాళులు అర్పించారు.

# మృతుని కుటుంబానికి పరామర్శ



**చిట్యాల, అక్టోబర్ 21 (జనంసాక్షి):** మండల కేంద్రం రామ్ నగర్ కాలనీకి చెందిన హోంగార్డు ముత్యాల మొగిలి, కండక్టర్ సాంబయ్య తండ్రి నర్సయ్య సోమ వారం మృతి చెందాడు. కాగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూట్ల తిరుపతి, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం రవీందర్ , నర్సయ్య పార్థివ దేహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతిని ధి దొడ్డి కిష్టయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అల్లకొండ కుమార్,టౌన్ పార్టీ అధ్యక్షులు బుర్ర లక్ష్మణ్ గౌడ్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బొట్ల రవి,ఆరెపల్లి నరసింహ రాములు ,దూడపాక సురేష్ ,గుర్రపు అశోక్, టిఆర్ఎస్ నాయకులు పిట్ట సురేష్, పొండ్రాల వీరస్వామి, బైరం భద్రయ్య,పెరుమండ్ల రవీందర్, రమణాచారి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కారించాలి

◆ జిల్లా ఇంచార్జి అదనపు కలెక్టర్ లోకల్ బాడి సంపత్ రావ్



**ములుగుప్రతినిధి,అక్టోబర్ 21(జనంసాక్షి):** సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆర్డిఓ సత్యపాల్ రెడ్డితో కలిసి ఇంచార్జి అదనపు కలెక్టర్ సంపత్ రావ్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, తమ శాఖకు సంబంధించి వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని, తిరస్కరించిన వాటికి పుర్తి సమచారంతో వివ రణ ఇవ్వాలని జిల్లా అధికారులకు సూచించారు. ఈ రోజు ప్రజావాణిలో మొత్తం (42) దరఖాస్తులు రాగా, అందులో (16) రెవెన్యూ శాఖ, ఉద్యోగం కోసం (6), డబుల్ బెడ్ రూం ఇల్ల కోసం (5),ఇతర శాఖలకు చెంది నవి(15) ఉన్నాయి. స్వీకరించిన వాటిని వివిధ శాఖలకు చెందిన అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు సిఫారసు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు జిల్లా వైద్య అధికారి అప్పయ్య, జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్, జిల్లా పశువైద్యశాల అధికారి కొమురయ్య, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి ప్రకాష్, జిల్లా సివిల్ సప్లై మేనేజర్ రాంపతి, ఎస్సీ కార్పొరేషన్ అధికారి, తూల రవి, బిసి వెల్ఫర్ అధికారి, సిహెచ్ రవీంధర్ రెడ్డి, డిప్యూటీ ఇన్స్పెక్టర్ సర్వే అధికారి రాజనర్సయ్య, జిల్లా ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# చలో వరంగల్ మాదిగల ధర్మయుద్ధం

◆ 26న మాదిగ ధర్మయుద్ధ సభను విజయవంతం



భూపాలపల్లి, అక్టోబర్ 21, (జనంసాక్షి):జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్-ఎం ఎస్ పి అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దోర్నాల రాజేందర్ మాదిగ , జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇన్చార్జి అంబాల చంద్రమౌళి మాదిగ హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా దేశంలోనే మొదటిసారి తానే వర్గీకరణ చేస్తానని అవసరమైతే గతంలో ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్ లకు ప్రత్యేకంగా ఆర్డినెన్స్ ను తీసుకువచ్చి మాదిగలకు న్యాయం చేస్తానని చెప్పి రెండు నెలలు గడుస్తున్న చేయక పోగా కమిటీలు కమిషన్ల పేర్లతో కాలయాపన చేస్తూ మాదిగలను నమ్మించి మోసం చేయడం, గ్రూప్-1 గ్రూప్-2 తో పాటు డిసెంబర్ నాటికి లక్ష ఉద్యోగాలు భర్తీ చేస్తానని చెబుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్గీకరణ లేకుండానే వాటిని పూర్తిచేసే పనిలో ఉన్నారని మాదిగలను మోసం చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ఖండిస్తూ గౌరవ మహాజన నేత మంద కృష్ణ మాదిగ తెలంగాణలో ఉన్న ఉమ్మడి జిల్లాల్లో పర్యటనలో భాగంగా ఈ నెల 26 న ఉమ్మడి వరంగల్ జిల్లా ధర్మ యుద్ధ మహాసభను జిల్లా లోని ప్రతి ఒక్క మాదిగ విద్యార్థి మరియు నిరుద్యోగులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని స్పష్టం చేశారు. ఈ కార్య క్రమంలో ఎమ్మా ర్పీఎస్,ఎంఎస్పీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తోటి మిత్రుడికి ఆర్థిక సహాయం



**మంగపేట, అక్టోబర్21 (జనంసాక్షి):** మండలంలోని కమలాపురం గ్రామానికి చెందిన ఎంపివి నరసింహారావు గత కొద్ది రోజులుగా లంగ్స్ ఇన్ఫెక్షన్తో బాధపడుతున్న విషయాన్ని తెలుసు కున్న తనతో పదవ తరగతి చదువుకున్న తోటి మిత్రులు నరసింహారావు ను పరామర్శించి ముప్పై వేల రూపాయల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇప్పాలపెల్లి రమేష్, నల్లూరి నాగేశ్వరరావు, కోరుకొప్పుల శంకర్, బండారి లింగమూర్తి, వేమ రవి, టి.రాంబాబు, వి.రమేష్, టీ.చంద్రా చారిలు పాల్గొన్నారు.

# పది రూపాయల నాణెంపై అవగాహన

◆ చలామణిలో 10 నాణెం ఉంది :ఇండియన్ బ్యాంక్ మేనేజర్ నరేష్



**కొత్తగూడఅక్టోబర్21(జనంసాక్షి):** మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలో ఇండియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో పది నాణెంపై అవగాహన కల్పించిన ఇండియన్ బ్యాంకు మేనేజర్ నరేష్ అనంతరం బ్యాంకు మేనేజర్ మాట్లాడుతూ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ముద్రించి నటువంటి ప్రతి నాణెం చెల్లుతుందని పది రూపాయల నాణెం చెల్లదనే అపోహలు,వదంతులు నమ్మొద్దని అన్నారు. మండల కేంద్రం లోని షాపుల యజమానులు 10 నాణెం తీసుకోవాలని ప్రజలకు అర్థవయ్యే రీతిలో అవగాహన కల్పించాలని వాటిని చలామణి చేయాల్సిందిగా షాపులకు వెళ్లి అవగాహన కార్యక్రమాన్ని కల్పించారు. ఈ కార్యక్రమం బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

# బాలసదన్లో బాలికపై లైంగిక దాడి

◆ ఆలస్యంగా వెలుగులోకి ఘటనను దాచిపెట్టిన అధికారులు

**యాదాద్రి,భువనగిరిజిల్లాబ్యూరో (జనంసాక్షి)** :అనాథలకు రక్షణ కల్పించాల్సిన మహిళా శిశు సంక్షేమ శాఖలోనే బాలికలకు రక్షణ లేకుండా పోయింది. అనాథ బాలికలకు ఆశ్ర యం కల్పించాల్సిన బాలసదన్లోనే పదేళ్ల అనా థ బాలికపై లైంగిక దాడి జరిగిన ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. ఈ నెల 14న ఒక కార్యక్రమం నిర్వహణ పేరుతో డీసీపీ ఓతో పాటు మరి కొంతమంది వ్యక్తులు రాత్రి 7 గంటల సమయంలో భువనగిరి బాలసద ను వచ్చారు. కార్యక్రమం జరుగుతున్న సమయంలో ఓ బాలిక బాత్రూంకు వెళ్లి వస్తు న్న సమయంలో. ఓ వ్యక్తి లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఈ ఘటనతో షాక్కు గురైన బాలిక ఏడ్చుకుంటూ తన గదిలోకి వెళ్లిపో యింది. గమనించిన బాలసదన్ సిబ్బంది ఆరా తీయగా ఓ వ్యక్తి తనపై లైంగిక దాడి చేశాడంటూ తన శరీరంపై గాయాలను చూపించింది. వెంటనే సిబ్బంది డీసీపీఓకు సమాచారం అందించారు. డీసీపీఓ సంబం ధిత వ్యక్తిపై పోలీస్ స్టేషన్లో కేసు పెట్టకపోగా విషయాన్ని ఎవరికీ చెప్పవద్దని, చెబితే అందరి ఉద్యోగాలు పోతాయని ఉద్యోగుల ను బెదిరించినట్లు తెలిసింది. అదీగాక బాలికను వలిగొండలోని ప్రైవేట్ అనాథాశ్రమానికి తర లించి నట్లు సమాచారం. బాధితురాలు ఉన్న వలిగొండ శాంతి నిలయంలో డీసీపీఓ సైదులు, కౌన్సిలర్ వెళ్లి విచారణ జరపగా బాధితురాలు తనపై లైంగిక దాడి జరిగిన విష యాన్ని చెప్పినట్లు సమాచారం. కలెక్టర్ స్పందించి బాలికపై లైం గిక దాడి చేసిన డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్కు చెందిన అటెండర్ ను




అదుపులోకి తీసుకో వాలని బాలల హక్కుల సంఘం సామాజికవేత్తలు కోరారు. దాడి ఘటనను దాచి పెట్టిన బాలల సంరక్షణ అధికారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## నూతన సీసీ కెమెరాలను ప్రారంభించిన సీఐ



**మహదేవపూర్,అక్టోబర్21(జనంసాక్షి):** అన్నారం గ్రామంలో నూతనంగా అమర్చిన 12 సీసీ కెమెరాలు సోమవారం రోజున అన్నారం గ్రామ ప్రజల సమక్షంలో కాళేశ్వరం ఎస్సై చక్రపాణి ఆధ్వర్యంలో మహదేవపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రామచంద్రరావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభి ంచారు. ఈ సందర్భంగా సీఐ రామ చందర్ రావు. గ్రామప్రజల సమక్షంలో మాట్లా డుతూ. సీసీ కెమెరాల ద్వారా నేరాలు నియంత్రించడంలో ఎంత ఉపయోగపడతాయని ఆక స్మతిగా ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు వెహికల్ నెంబర్ గుర్తించి నేరస్తులను పట్టుకోవడానికి రాత్రి సమ యంలో దొంగతనాలు జరిగినప్పుడు దొంగలను గుర్తించడానికి సిసి కెమెరాలు ఎంతో ఉపయో గపడతాయని గ్రామ ప్రజలకు సీఐ తెలిపారు. అదేవిధంగా యువత డ్రగ్స్ మత్తు పదార్థాలకు చెడు వ్యాసనాలకు అలవాటు పడకూడదు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి తన భవిష్యత్తును కాపాడుకుని ఒక మంచి మార్గంలో నడవాలని విద్యార్థులు తమ పరిసర ప్రాం తాల్లో ఎవరైనా డ్రగ్స్ వినియోగిస్తున్నట్లు అనుమానం వచ్చిన విక్రయిస్తున్నట్లు తెలిసిన పోలీసు లకు సమాచారం అందించాలని అప్పుడు మాత్రమే డ్రగ్స్ రహిత సమాజం సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఆరోగ్య పథకాన్ని అమలు చేయండి

◆ మంత్రి దామోదర రాజనరసింహాతో టీయూడబ్ల్యూజే భేటీ

**భూపాలపల్లి, అక్టోబర్ 21, (జనంసాక్షి):** గత ఐదేళ్ల నుండి రాష్ట్రంలో జర్నలిస్ట్స్ హెల్త్ స్కీం (JHS) సక్రమంగా అమలుకాక పోవడంతో జర్నలిస్టులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే అది అమల య్యేలా పగడ్బందీ చర్యలు చేపట్టాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సి. దామోదర రాజనర్సింహాను తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) కోరింది. మంగళవారం నాడు టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు కే. విరాహత్ అలీ నేతృత్వంలో ప్రతినిధి బృందం బంజారా హిల్స్ లోని ఆరోగ్యశ్రీ కార్యాలయంలో, మంత్రి దామోదర రాజనర్సింహాను, రాష్ట్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ సంచాలకులు ఆర్.వి.కర్ణన్ ను కలిసి జర్నలిస్టుల ఆరోగ్య పథకం అమలుపై చర్చించింది. గత బిఆర్ ఎస్ ప్రభుత్వం, ప్రభుత్వ ఉద్యోగులతో పాటు జర్నలిస్టులకు ఈ జె హెచ్ ఎస్ పథకాన్ని ప్రవేశపెట్టి, హెల్త్ కార్డులు జారీ చేయగా, ఆ పథకం 2019వరకు సక్రమంగా పనిచేసిందని విరాహత్ అలీ తెలి పారు. కారణాలు ఏమిటో తెలియదు కానీ గత ఐదేళ్లుగా వైద్యం కోసం జర్నలిస్టులు కార్పొరేట్ ఆసుపత్రులకెళ్తే హెల్త్ కార్డులను తిరస్కరి స్తున్నారని ఆయన మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. మంత్రిని కలిసిన టీయూడబ్ల్యూజే ప్రతినిధి బృందంలో రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కల్లూరి రాములు, రాష్ట్ర కార్యదర్శులు వరకాల యాదగిరి, కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర కోశాధికారి మోతె వెంకట్ రెడ్డి, హెల్త్ కమిటీ



కన్వీనర్ ఏ.రాజేష్, హెచ్ యు జె అధ్యక్షుడు శిగా శంకర్ గౌడ్ లు ఉన్నారు.త్వరలో ఉన్నత స్తాయి సమావేశం.మంత్రి దామోదర రాజన రసింహాఆరోగ్య పథకం విషయంలో జర్నలిస్టులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వ ఉద్యోగులతో పాటు జర్నలిస్ట లకు ఆరోగ్య పథకాన్ని పటిష్టంగా అమలుచేసే విషయంలో త్వరలో శాఖా పరంగా ఉన్నత స్థాయి సమావేశాన్ని నిర్వహించి చర్చిస్తామని టీయూడబ్ల్యూజే ప్రతినిధి బృందానికి మంత్రి దామోదర రాజనరసింహా హామీ ఇచ్చారు. ఈ పథకాన్ని ట్రస్ట్ ద్వారనైనా, థర్డ్ పార్టీ ఏజెన్సీల ద్వారనైనా నిర్వహించేందుకు ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు తెలిపారు. అధికారులతో సమావేశమై, తదుపరి జర్నలిస్టు, ఉద్యోగ సంఘాల బాధ్యులతో సమావేశం నిర్వహిస్తామని మంత్రి స్పష్టం చేశారు.

## కొమురం భీమ్ వర్ధంతి సభకు ఐటీడీఏ పిఓ రావాలని వినతి

◆ ఆదివాసి సంఘాల నాయకులు



**మహదేవపూర్,అక్టోబర్ 21 (జనంసాక్షి):** అక్టోబర్ 23 న మహనీయులు కొమురం భీమ్ వర్ధంతిని మహాదేవపూర్ మండల కేంద్రంలో జరిగే వర్ధంతి సభకు ముఖ్య అతిథిగా హాజరుకా వాలని ఐటీడీఏ పి.ఓ. చిత్ర మిశ్రాను ఏటూరునాగారంలో సోమవారం జయశంకర్ జిల్లా ఆదివాసీ సంఘాల నాయకులు కలిసి వినతి పత్రం అందజేశారు. ఆదివా సంఘ నాయకులు వినతి పత్రంలో పేర్కొన్నపలు సమస్యలు గిరిజన పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత లేకుండా చూడాలని,ఎస్టీ కమ్యూనిటీహాల్ని మరమ్మత్తులు చేయించాలని,గిరిజన సమస్యలని పరిస్కారి ంచాలని కోరారు.పి.ఓ సానుకూలంగా స్పందించి సభకు వస్తానని త్వరలోనె సమస్యలని పరిష్కరిస్థానన్నారని ఆదివాసీ సంఘాల నాయకులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ (జేఏసీ )సంఘాల జయశంకర్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎంపీపీ గుర్సింగ బాపు, తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు మడె కుమార్,మాజీ ఉపసర్పంచ్ లు ఎలాది ఇంద్రాసేన, దునే సమ్మయ్య, ఉపాధ్యాయులు కూడిమెత సమ్మయ్య పాల్గొన్నారు.

# ఘనంగా పోలీస్ అమరవీరుల దినోత్సవం

◆ విశ్రాంతి లేని ఉద్యోగి పోలీస్ ◆ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

**రఘునాథపల్లి, (జనంసాక్షి):** పోలీస్ అమరవీరుల దినోత్సవం సంద ర్భంగా రఘునాథపల్లి పోలీస్ స్టేషన్లో జరిగిన కార్యక్రమంలో పాల్గొ న్న కలెక్టర్.. జనగామ డిసిపి.. స్టేషన్ ఘన్పూర్, వర్ధన్నపేట,జనగామ ఏసిపిలు, సిఐలు, ఎస్సైలులి విధి నిర్వహణలో అసువులు బాసి అమరులైన పోలీస్ లను గుర్తు చేసుకుంటూ ఈరోజు జరిగిన పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా రఘునాథ్ పల్లి పోలీస్ స్టేషన్లో జరిగిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ముందుగా జిల్లా కలెక్టర్ పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు .అనంతరం కలెక్టర్,DCP రాజమహేంద్ర నాయక్, ఏసీపీలు, సీఐ,ఎస్. ఐలు అమరులైన పోలీసులకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పోలీసుల సేవలను స్మరించుకున్నారు. ప్రజల రక్ష ణలో పోలీస్ సేవలు కీలకమని వారి సేవలను జిల్లా కలెక్టర్ కొనియాడారు.ఎండ, వాన, పగలు, రాత్రి అనే తేడా లేకుండా కుటుంబంతో కలిసి జరుపుకునే పండగ – పబ్బాల్ని కూడా త్యజించి పోలీసులు ప్రజల కోసం పని చేస్తుంటా రన్నారు విధి నిర్వహణలో అంతర్గత భద్రతను కాపాడే పనిలో ప్రజల కోసం ప్రాణాలని పణ ంగా పెట్టి మరణించిన పోలీస్ వారిని స్మరించు కోవడం మన కర్తవ్యమన్నారు పోలీసులు లేని సమాజాన్ని ఊహించుకోలేమని ప్రతి ఒక్కరు ఏ ఆపదకైనా ఆశ్రయించేది పోలీసు లనే అన్నారు పనిగంటలతో పని లేకుండా అన్ని పరిస్థితుల్లో అన్ని వేళల్లో శాంతి భద్రతలను కాపాడేం దుకు పోలీసులు ముందుంటా రన్నారు శాంతిభద్రతలను అదుపులో పెడుతూ.నేరగాళ్ళను నియంత్రిస్తూ. ప్రతీ రోజు ఒక చాలెంజ్తో పోలీస్ యంత్రాంగం పని చేస్తుందన్నారు ఎన్నికలు జరిగిన





సమయంలో. జిల్లాలో ఎలాంటి అవాంచనియ సంఘటనలు జరగ కుండా అలాగే అకాల వర్షాల వల్ల ఏర్పడిన ఇబ్బందులను తొలిగిం చడంలో , జిల్లాలో క్రైమ్ రేట్ తగ్గిం చడంలో ఇలా ప్రతీ సంఘటనలో ఎంతో బాధ్యతయుతంగా వ్యవహా రిస్తున్న జిల్లా లోని ప్రతీ ఒక్క పోలీస్ అధికారికి కలెక్టర్ అభినందనలు తెలిపారు.

## ఏడిఈ రణధీర్ రెడ్డిని సన్మానించిన టిఆర్వికెఎస్ నాయకులు

**స్టేషన్ ఘన్పూర్, అక్టోబర్ 21, (జనంసాక్షి) :** స్టేషన్ ఘనపూర్ సబ్ డివిజన్ కార్యాలయంలో సోమ వారం నూతన ఏడిఈ ఆపరేషన్ టిజి ఎన్పిడిసిఎల్గా పి.రణధీర్ రెడ్డి భాధ్యతలు స్వీక రించారు. సోమవారం ఘణ్ పూర్ సబ్ డివి జన్ ఏడిఈగా బాధ్యతలు స్వీక రించిన సంద ర్భంగా టిఆర్వికెఎస్ యూనియన్ నాయ కులు



రణధీర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో టిఆర్వి కేఎస్ సర్కిల్ ప్రెసిడెంట్ మాహెందర్ రెడ్డి, డివిజన్ సెక్రెటరీ మాహెందర్, జపర్ ఘడ్ సెక్షన్ ప్రెసిడెంట్ లక్ష్మ రెడ్డి, అడిషనల్ సెక్రెటరీ, మీదికోండ లైన్మెన్ అల్లం సదన్, సాయిలు, కూమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఊళ్లో నుండి ఇసుక లారీలు నడవవద్దని జిల్లా కలెక్టర్ వినతి

**మహదేవపూర్, అక్టోబర్ 21 (జనంసాక్షి):** పంకేన. పెద్దంపేట ఇసుక క్వారీల నుండి అంబటిపల్లి గ్రామంలో నుంచి ప్రతిరోజు ఇసుక లారీల రవాణా వల్ల ప్రజలకు ఇబ్బం దులు ఏర్పడుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మకు వినతి పత్రం అందించిన అంబటిపల్లి గ్రామస్తులు. సోమవారం రోజున అంబటిపల్లి గ్రామస్తులు సమావేశం ఏర్పరచుకొని వినతి పత్రములో పేర్కొన్నటువంటి పంకేన . పెద్దం పేట ఇసుక క్వారీల నుండి లారీలు ఇసుక లోడులతో అంబటిపల్లి ఊరి మధ్యలో గల రహదారి నుండి రావడంతో దుమ్ము లేచి గ్రా మ ప్రజలు అనారోగ్యానికి గురికావడం జరు గుతుందని అదేవిధంగా లారీలు నడవడంతో ప్రమాదాలు జరిగి ప్రాణాలు సంభవిస్తాయని



బైపాస్ రోడ్డు ద్వారా ఇసుక లారీలను తరలి ంచాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కల ెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ రాహుల్ శర్మకు మహాదేవపూర్ తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ కు వినతి పత్రం అందజే శారు. ఈ కార్యక్రమంలో పుట్ట సూర్యనారా యణ. పత్తి మల్లేష్ జున్ను శంకర్ దామరకు ంట శ్రీనాథ్ అమృత సంతోష్ విని గాని దేవే ందర్ వావిలాల దేవేందర్ బింగి రవిఉన్నారు.